
జ్యోతిష విజ్ఞాన పత్రిక

వ్యవస్థాపకులు : వాచస్పతి జ్యోతిష విజ్ఞాన భాస్కర, రాష్ట్రపతి అవార్డు గ్రహీత, మహా మహోపాధ్యాయ
మధుర కృష్ణ మూర్తి శాస్త్రి


సంపుటము : 10-07-2016 నుండి 10-10-2016 సంచిక :



సంపాదకుడు :-
మధుర పాలశంకరమూర్తి శర్మ
బి.కాం.వి.యల్.ఎం.ఏ(జ్యోతిషం)

శ్రీ మధుర కృష్ణ మూర్తి శాస్త్రి గారి స్మారక సంచిక

విజ్ఞాపనము, స్వగతం, కర్మజీవి, ఆత్మీయార్చన, నిజమైదైవజ్ఞుడు - మధుర వారు,మనిషి మనస్వి
మధుర మాట శాస్త్రి బాట ఆచార్యదేకోభవ, ముగబోయిన మధురవాణి, మధుర వారి జాతకం - నాడీవిశ్లేషణ



జ్యోతిష విజ్ఞాన పత్రిక

వ్యవస్థాపకులు
వాచస్పతి' జ్యోతిషవిజ్ఞాన భాస్కర, రాష్ట్రపతి అవార్డు గ్రహీత
మహామహోపాధ్యాయ' మధుర కృష్ణమూర్తిశాస్త్రి
సంపాదకుడు- మధుర పాలశంకరమూర్తిశర్మ.బి.కాం.బి.యల్, ఎం.ఏ(జ్యోతిషం)

సంపుటము 53	**శా.శ. 1938 ఆషాఢ-శ్రావణ-భాద్రపద మాసములు** **కల్యాబ్దములు 5117 కర్కాటక-సింహ-కన్య మాసములు** **క్రీ.శకము 2016 జూలై-ఆగస్ట్-సెప్టెంబరు మాసములు**	సంచిక 1

విషయసూచిక

యాజమాన్య వివరణ

జ్యోతిష విజ్ఞాన పత్రిక రిజిష్టర్డు నెం. 8330/1964 త్రైమాసిక పత్రిక(యాజమాన్య వివరణ) ఫారం 4రూలు 8
ప్రచురణ స్థలం రాజమహేంద్రవరము, 2.ప్రచురణ కాలము జనవరి-ఏప్రిల్-జూలై-అక్టోబరు
3.ముద్రాపకుని పేరు-జాతి-చిరునామ శ్రీగౌతమీ ప్రింటర్స్, రాజమండ్రి
ప్రచురణ కర్త- జాతి-చిరునామ- మధుర పాలశంకరమూర్తిశర్మ, హిందువు, సీతంపేట, రాజమండ్రి
మధుర పాలశంకరమూర్తిశర్మ అను నేను పై సంగతులు యధార్ధమని తెలుపుచున్నాను.

వ్యాస రచయితల వ్యాసములపై గల వారి అభిప్రాయములకు - పత్రికా సంపాదకులకు ఎటువంటి బాధ్యత లేదు. -సంపాదకుడు



నామాట

మధుర వంశోద్భవందివ్యం జ్యోతిర్విజ్ఞాన భాస్కరం
కృష్ణమూర్తితి విఖ్యాతం వాచస్పతి గురుమ్భజే ॥


Stand up for what you believe in, even if it means standing alone .తాను నమ్మినది సత్యమని తలచినపుడు ఒంటరివైనా నిలబడు. అనే మాటకు నిలువెత్తు తార్కాణం మా నాన్నగారు, వారు నా గురువులు, మార్గదర్శకులు కూడా. వారు నన్ను మా కుటుంబాన్ని, శిష్యగణాన్ని, మిత్రులను, ఆప్తులను విడచి మన్మథనామ సంవత్సర ఫాల్గుణ కృష్ణ చతుర్దశినాడు(6 ఏప్రియల్ 2016) స్వర్గస్థులైనారు. భారతదేశంలోనే వేళ్ళతో లెక్కించదగిన జ్యోతిష,వాస్తు, ధర్మశాస్త్రపండితులలో ఒకరిగా ముఖ్యులుగా వెలుగొందిరు. మాఇంట సదా పెద్దవారితో పండితులతో వాస్తు, జ్యోతిష, వేదవేదాంగ ధర్మశాస్త్ర విషయాలతోపాటు వాటిపై వచ్చే సందేహాలతో చర్చలతో సరస్వతి నిలయంగా భాసించేదని నేను చెప్పడం కంటే పెద్దలు సదా భావించేవారని చెప్పగలను. ఎంతటి అనారోగ్యం వచ్చినా, దేహం సహాకరించపోయినా శాస్త్రవిషయములంటే లేని ఓపిక తెచ్చుకుని చర్చించేవారు. శాస్త్రాధ్యయన మంటే మక్కువ చూపించే వారనడంలో ఎటువంటి సందేహం లేదు. ఎవరికి ఏ సందేహాలు వచ్చిన శాస్త్రిగారు ఉన్నారనే ధైర్యము ఉండేది. ఇపుడు మేము ఎవరిని అడిగి సందేహ నివృత్తి చేసుకోవాలాని మాతో పాటు పెద్దలు నిశ్చేష్టులౌతున్న మాట వాస్తవం.

వారు తుదిశ్వాస విడువడానికి కొద్ది రోజుల ముందు శ్రీదుర్ముఖి నామ సంవత్సర ఉగాది పంచాంగ శ్రవణం దాని సభా విషయమై మాట్లాడబోతే నాయనా రెండు రోజులు ఆగమని చెప్పడం అంతలోనే వారు మమ్మల్ని విడిచిపెట్టడం జరిగింది. రాబోయే ఉప ద్రవాన్ని వారు ముందుగానే ఊహించి అనేక ఏర్పాట్లు చేసిన మహామనిషి.

"జాతస్య హి ధృవో మృత్యుర్ధ్రువం జన్మ మృతస్య చ" అనే గీతాకారుడు చెప్పినట్లు జరుగవలసి ఉన్నా వారి సహచర్యంలో జీవించిన మాకు, శిష్యవర్గానికి, మిత్రులకు శ్రేయోభిలాషులకు వారికి ఇది ఊహించని పరిణామం. జరిగిన విషయాలను నెమరు వేసుకుంటూ చింతించడం కంటే వారి ఆశయాలను మరింత ముందుకు తీసుకువెళ్ళడం నా ప్రథమ కర్తవ్యమే కాక నా బాధ్యతగా భావిస్తున్నాను. సదా కర్మను ప్రోత్సహించే వారి ఆశయాలను సంపూర్ణంగా సాధించడమే వారికి నిజమైన నివాళిగా భావిస్తూ......వారి మానసిక పుత్రికలైన జ్యోతిష విజ్ఞాన పత్రిక, దృక్సిద్ధాంత పంచాంగ రచన. సిద్ధాంతములను పెద్దలు, శిష్యులు, మిత్రుల సహకారంతో సమర్ధవంతంగా ముందుకు తీసుకు వెళతామని తెలియచేస్తున్నాను. మా నాన్నగారికి ఇచ్చిన సహాయ సహకారములను నాకు ఇచ్చి ప్రోత్సహిస్తారని ఆశిస్తున్నాను. ఈ సంచికను మా నాన్నగారి స్మారక సంచికగా మార్చడంలో ఎపుడు వచ్చే కొన్ని వ్యాసములు తదుపరి సంచికలలో ప్రచురించగలము.



మధుర పాలశంకర శర్మ



విజ్ఞాపనము

(జ్యోతిష విజ్ఞాన పత్రిక ప్రారంభ సంచికకు(10జూలై 1964) శ్రీశాస్త్రిగారు వ్రాసిన సంపాదకీయం -సంపాదకుడు)

పాఠక మహాశయులారా!

మనకు వేదములు, స్మృతులు, పురాణములు ఉపపురాణములు, ఇతిహాసములు, తర్కవ్యాకరణాది శాస్త్రములు, వైద్యము, ధనుర్వేదము, ఇవిగాక కళలు మరియు సాహిత్యాది విద్యలనేకములు గలవు. వీనిలో ప్రతి మానవునకు వైద్య జ్యోతిశ్శాస్త్రములయొక్క అవసర మనుదినము కలుగుచుండును. జ్యోతిశ్శాస్త్రసహాయ మువలన మానవుడు తనయొక్క భావిజీవితమును జాగ్రత్తగా సరిదిద్దుకొనుటకు తగిన అవకాశములు గలవు కార్యారంభములందు ముందుగా దైవజ్ఞునివలన ఫలము ను తెలుసుకొని దాని ననుసరించి వ్యవహరించుట వలన శ్రమ ప్రయాసలను తగ్గించుకొనుటకు వీలగును. దుఃఖకాలమాసన్నముగుచున్నట్లు దోచినపుడు తన జాగ్రత్తతో, యిష్టముతో దుఃఖముననుభవించుటకు వీలగును. సుఖకాల మాసన్నమగుచున్నట్లు దోచినప్పు డు స్వేఛ్ఛానుసారమానంద మనుభవింపవచ్చును. మరియు లోకములో గల ప్రతివస్తువునకు సంస్కారము గలదు. బంగారము మొదలగు ధాతువుల కగ్నిసంస్కార ముచేత శుద్ధిగలుగును. పాత్రాదులకు ప్రక్షాళనాదికము వలన శుద్ధి కలుగును. ఇట్లే మానవునకు(మానవదేహం నకు)గర్భాదానాది సంస్కార విశేషముల వలన శుద్ధి గలుగును. ఈ సంస్కారముల నాచరించుటకు నియత మగు కాలములు గలవు. ఇట్టి నియతకాలమును తెలు సుకొనుట జ్యోతిశ్శాస్త్రమువలన సాధ్యమగును. నేడు మనదేశములో ఈ శాస్త్రమభివృద్ధిచెందవలసిన యవ సరమెంతయు గలదు. ఈ శాస్త్రాభివృద్ధికి మా "**జ్యోతిష విజ్ఞాన కేన్ద్రము**"నుండి త్రైమాసిక పత్రికను ప్రకటించు టకు కృషి జరిపి పత్రికాముఖమున పండిత సహాయ్య మున జిజ్ఞాసువుల ప్రోత్సాహమున నీ శాస్త్రములో తగిన పరిశోధనలు జరుప ప్రయత్నములో నుంటిని. నా మిత్రులు, తోటి పండితులు నన్ను చాలా విధముల ప్రోత్సహించుటచేతను వారివారి శక్త్యనుసారము దోహద మిచ్చుటచేత నేనీ పత్రిక నారంభము చేయగలిగితిని. జ్యోతిశ్శాస్త్రాభిమానులు, పండితులు ఇతోధికముగా సహకరించి నా కృషిని జయప్రద మొనరించుటయే గాక యీనాడు శిధిలావస్థకు వచ్చిన ఈ శాస్త్రమును పునరుద్ధరించుటకు పూనుకొనవలసినదిగా మనవి చేయుచున్నాను. గతములో ఈ శాస్త్రము మనదేశములో నత్యున్నతస్థాయి నందినట్లు ప్రాచీన గ్రంథపరిశోధనల వలన తెలియుచున్నది. నేటికిని చాలాగ్రంథములముద్రి తములుగ నుండుటచేతను, సంస్కృతభాషాభూయిష్ఠము లగుటచేతను, గంభీరభావగర్భితము లగుటచేతను, సంప్రదాయ సమ్మిళితము లగుటచేతను బహుగ్రంథములు దురవగాహములుగా నున్నందున, శాస్త్రజిజ్ఞాసువులకు తెలుగులో నా గ్రంథసారమును తెలియచేయవలసినదిగా పండితులకు మనవిచేయుచున్నాను.

మరియొక ముఖ్యవిషయమేమనగా-జ్యోతి శ్శాస్త్రమునకు వైద్య, ధర్మ, యోగ, కర్మ శాస్త్రాదులతో సంబంధమెంతయు గలదు. వ్యాసకర్తలు తమతమ వ్యాసములను పై అంశములలో దేనియందు వివరించి వ్రాసి పంపించినను మా పత్రికయందు ప్రకటించగలను. శాస్త్రీయములగు అంశములతోమాత్రము నిర్దుష్టముగ నుండునట్లు వ్యాసరచనము చేయవలసినదిగా కోరుచు చున్నాము.

మా "**జ్యోతిష విజ్ఞానకేన్ద్రము**"నుండి ప్రతి మూడు మాసములకు (జనవరి10, ఏప్రియల్10, జూలై 10, అక్టోబరు 10) పత్రిక ప్రకటించబడును. ఒకనెల ముందుగా మాకు వ్యాసము లందునట్లు పంపగలందు లకు కోరుచున్నాము. పండితులు, విజ్ఞానవంతులు, వి మర్శకులు తమతమ సలహాలను గూడా పంపవచ్చును. యధావకాశములనుబట్టి వానిని ప్రకటించగలను.

-సంపాదకుడు

కర్మజీవి - బ్రహ్మశ్రీమధురకృష్ణమూర్తిశాస్త్రిగారు

పుచ్చాశ్రీనివాసరావు, విజయవాడ

శ్రద్ధావాం ల్లభతే జ్ఞానంతత్పరస్సంయతేంద్రియః
జ్ఞానం లబ్ధ్వా పరాంశాంతి అచిరేణాధిగచ్ఛతి ॥

జ్ఞానమును సంపాదించుకొనుటయందు శ్రద్ధగల వాడును, తదేక నిష్ఠగలవాడును, లెస్సగా ఇంద్రియ నిగ్రహము కలవాడును జ్ఞానమును పొందుచున్నాడు. అట్టి జ్ఞానము పొందిన పిమ్మట సర్వోత్తమమైన శాంతిని పొందుచున్నాడు.

జగతి ప్రసారితమివాలిఖితమివ మతౌ నిషిక్తమివ హృదయే।
శాస్త్రం యస్య సభగణాం నాదేశా నిష్ఫలాస్తస్య ॥


భగణాదులతో (గణితముతో) కూడిన స్కంధత్రయాత్మ కమైన జ్యోతిషశాస్త్రము లోకములో విస్తరించిన విధంగా, దానిపై బుద్ధిని నిలిపి ఆ శాస్త్రమును మనస్సులో దృఢపరుచుకున్న వారు తెలియచేసే ఫలితములు ఎప్పటికి నిష్ఫలములు కావు.

పైన తెలియచేసిన గీతావాక్యము మరియు బృహత్సంహితా శ్లోకములు ఇటీవల అనగా మన్మథ నామ సంవత్సర ఫాల్గుణ బహుళ చతుర్దశి బుధవారం నాడు (06.04.2016) స్వర్గస్తులైన మా గురువుగారు బ్రహ్మశ్రీ మధుర కృష్ణమూర్తిశాస్త్రిగారికి పూర్తిగా అన్వయిస్తాయని చెప్పడం ఎటువంటి సందేహం లేదు. "**త్రిస్కంధజ్ఞస్య మునిరివ వాణీ సత్యవాక్ భవతి**" అని బృహత్సంహితలో చెప్పినట్లు త్రిస్కంధాత్మకమైన జ్యోతిశ్శాస్త్రాన్ని ఔపాసన పట్టి ధర్మశాస్త్రం, సిద్ధాంతం, వాస్తు శాస్త్రములో ఒక మనిషి జీవితకాలం సాధించ లేనంత జ్ఞానాన్ని సత్యవాక్కును పొందినవారు. కొన్ని దశాబ్దాలుగా భారతదేశంలోనే మహాపండితులుగా గుర్తించ బడిన వారి జీవితంలో విశేషాలను తెలుసుకొని వారిని స్మరించుకోవడం ద్వారా వారికి నివాళులు అర్పించుకునే అదృష్టంగా భావిస్తున్నాను. చూడగానే సాష్టాంగ నమస్కారం చేయాలనిపించే విధంగా మంచివర్చస్సుతో చూడడానికి అవర వరాహ మిహిరులవలె స్ఫుర ద్రూపంతో కనిపించేవారు.

బ్రహ్మశ్రీ మధుర కృష్ణమూర్తిశాస్త్రిగారు శ్రీ ప్రభవ నామ సంవత్సర ఫాల్గుణ శుద్ధ అష్టమీ సోమవారం అనగా 28 ఫిబ్రవరి 1928న పశ్చిమగోదావరి జిల్లా తణుకు మండలంలోగల ముక్కామలలో మధుర వెంకయ్య, శచీదేవమ్మ దంపతులకు జన్మించారు. 8వ తరగతి వరకు పాఠశాల విద్యను అభ్యసించినా, ఇదేకాలంలో శ్రీపీసు పాటి విశ్వేశ్వర శాస్త్రిగారివద్ద శిష్యరికం చేసి పంచ కావ్యాలు, వ్యాకరణంను అభ్యసించారు. 1944-48 సం.రాల కాలంలో శ్రీవాజిపేయాజుల వెంకట సుబ్రహ్మణ్య సోమ యాజుల గారి వద్ద ఋగ్వేద స్మార్తము, సంస్కృత నాటకా లంకారాది సాహిత్యము, జ్యోతి శ్శాస్త్రములోని హోరా సంహిత వాస్తుశాస్త్రము, జాతక, ముహూర్త, ప్రశ్న, శాస్త్రములను సంపూర్ణంగా అభ్యసించారు.

కుటుంబ జీవితము-వీరికి 1948లో వివాహం జరిగింది. వీరి జీవిత భాగస్వామి శ్రీమతి మహాలక్ష్మిగారు. ఇద్దరు పుత్రులు, నలుగురు కుమార్తెలు. పెద్ద సంసారం, అనేక బాధ్యతలు వచ్చిపోయే బంధువులు, ఏ సమస్య వచ్చిన వీరినే సంప్రదించే బంధుమిత్రులు, అనేక సమస్యలు, ధనానికి ఇక్కట్లు ఉన్నా వీటిని చక్కగా సమస్వయపరుచుకుంటూ శాస్త్రాన్వేషణకు సమయం కేటాయించేవారు.

విద్యార్జన-శ్రీశాస్త్రిగారి జీవితాన్ని మలుపు తిప్పింది 1954- 1962 మధ్యకాలం. తమ ప్రతిభను మరింత మెరుగు పరుచుకోవడాటకి సిద్ధాంతాదులను లోతుగా పరిశీలించ వలసిన అవసరాన్ని గ్రహించి ఆనాటికే గోదావరి జిల్లాలలో మహాపండితులుగా పేరు పొందిన శ్రీశ్రీపాద వేంకటరమణ దైవజ్ఞశర్మ రామచంద్రపురం గారిని గురువుగా చేసుకున్నారు. మా గురువుగారి మాటల్లోనే ఆనాటి సంఘటన గురించి తెలియచేస్తు



శాస్త్ర కృషీవలురు శ్రీశాస్త్రిగారి కార్యక్షేత్రం


ఒక వ్యక్తికి జ్ఞానం పెరగడానికి ఎంత కష్టించాలో వీరి శాస్త్రాధ్యాయన విధానం తెలియచేస్తుంది. ఆనాడు మూలగ్రంథాలన్ని తాళపత్రాలలోను, కొన్ని ముద్రించబడినా ఎక్కువుగా దొరక్క పోవడం వంటి ఇబ్బందులు ఉండడంతో ఆయా గ్రంథాల సేకరించడానికి అధిక వ్యవప్రయాసలు పడవలసి రావడంతో చివరకు అసలులో ఎన్ని పేజీలు ఉన్నాయో అలాగే బైండుపుస్తకాలను తయారుచేసుకుని వాటికి నకళ్ళువ్రాసుకోవడం ప్రారంభిం చారు. ఆయా గ్రంథాలన్ని యథాతథంగా అంటే ముద్రణా

"హెూరాశాస్త్రం లో ఏం చదివారని శ్రీశ్రీపాదవారు అడిగితే తాను చదివిన హెూరభాగాన్ని వివరిస్తు ప్రత్యేకించి బృహజ్జాతకంపై 11 వ్యాఖ్యానాలు చదినట్లు చెప్పగా, అలాగా అని వారిని పరీక్షచేస్తే వివిధ వ్యాఖ్యానాలలో ఒక శ్లోకాన్ని ఏఏ విధంగా వ్యాఖ్యానాంచేసేరో సోదాహరణంగా తెలియచేసారట, బాగుందోయే సరే మరి "సూర్యసిద్ధాంతం 21 వ్యాఖ్యానాలతో కూడి ఉంది. చదువుతావా "అని ప్రశ్నిస్తే అలాగేనండి అని చెప్పడంతో"వారిని శిష్యులుగా స్వీకరించి సిద్ధాంత భాగం, పంచాంగ రచన, ధర్మ శాస్త్రముల అధ్యయనం ప్రారంభించారు. గురువుగారు పాఠం చెప్పడం, సందేహం కలిగిన చోట సరియైన సమాధానం రాకపోతే గురువుతో విభేదించడం,ఈ విషయం గురించి ఫలానా గ్రంథంలో ఉందంటే దానిని పొందడం కోసం తంజావూరు అంటే తంజావూరు, మద్రాసులోని పురాతన గ్రంథాలయంలో అంటే అక్కడకి, కాశీలో ఫలానా గ్రంథాలయంలో ఉందని చెప్పితే ఇద్దరు కలసి ఆయా ఊళ్ళకు ప్రయాణ మవ్వడం ఇలా దేశమంతా సంచారం చేయడం జరిగేది. ఈ కోవలో 1956-60మధ్య కాలం లో కాశీలోనే ఉంటూ పరిశోధన, అనేక మంది పండిత ులతో చర్చలు జరపడం నిత్యకృత్యంగా ఉండేది. ఈ సమయంలోనే **అయనాంశ** పైపరిశోధనకు మార్గం ఏర్పడింది.

దోషాలు, తప్పొప్పుల పట్టికలను సైతం కాపీచేసుకునే వారు. ఇలా సుమారు 100కి పైగా బృహద్గ్రంధాలకు తప్పులు లేకుండా నకళ్ళు వ్రాసుకున్నారు. వాటిని వారి గ్రంథాలయంలో చూడవచ్చును.

మహెూన్నతమైన గురుపరంపర

ఈ క్రమంలో మకుటాయమానంగా చెప్పుకోదగిన ముఖ్య విషయం మా గురు పరంపర. ఈ విషయాన్ని అనేకసార్లు వారు వివరించినా, వివరించిన ప్రతిసారి తన్మయత్వంతో కూడిన అశ్రునయనాలతో భావోద్వే గంతో మాకు చెప్పేవారు. ఈ గురు పరంపరలో మాకు తెలిసి మొదటివారు **మహామహెూపాధ్యాయ పండిత బాపుదేవ శాస్త్రిగారు** (1821-1900), వీరు బ్రిటిషు మహారాణిచే "మహా మహెూపాధ్యాయ బిరుదుని" పొందారు. వీరు కాశీవిద్యాపీఠ్ జ్యోతిషాచార్యులుగా అనేక సిద్ధాంత గ్రంథాలను రచించిన ప్రతిభాశాలి. వీరి శిష్యులు **మహా మహెూపాధ్యాయ సుధాకర ద్వివేది**(1855-1910)గారు, గురువుని మించిన శిష్యులు. బాపూదేవశాస్త్రిగారి తరువాత కాశీవిద్యాపీఠ్ అధ్యక్షులుగా చేసారు. సిద్ధాంతం, గణితం, జ్యోతిషాదులపై సంస్కృతములోను ఇంగ్లీషులోను లెక్కకు అందని సుమారు 100కి పైగా గ్రంథములను రచించడం, పరిష్కరించడం జరిగింది. వీరి శిష్యులు



మహామహోపాధ్యాయ పండిత మురలీధర్ ఝూ (1869- 1929). కాశీవిద్యా పీఠ్ బెనారస్ హిందుయూనివర్సిటీగా మారుతున్న సమయంలో జ్యోతిష్యాచార్యునిగా అనేక గ్రంథాలను రచించారు. వీరి శిష్యులు దేశ విదేశాలలో విశేషమైన ఖ్యాతిని పొందారు. వీరి శిష్యులు **జ్యోతిషాచార్య శ్రీశ్రీపాద వేంకటరమణ దైవజ్ఞ శర్మగారు.** (1884 -1968) సిద్ధాంతం, అయనాంశలపై విశేషమైన కృషిచేసారు. దేశంలో అనేక మంది పండితులతో వాదప్రతివాదములు చేసిన మహాపండితులు. వీరి శిష్యులు మా గురువుగారు **మహామహోపాధ్యాయ శ్రీమధుర కృష్ణమూర్తిశాస్త్రిగారు.** వీరి సహాధ్యాయి సాంగత్రివేదాచార్య బ్రహ్మశ్రీ తంగిరాల బాలగంగాధర శర్మగారు.

గ్రంథరచన -కొన్ని వేల గ్రంథాలను ఆమూలాగ్రంగా చదవడం, వాటిని అనుభవంలో పరిశీలించడం ఈ కోవలో వాస్తు జ్యోతిష శాస్త్రములలో మకుటాయమానమైన గ్రంథాలను రచించారు. 1951లో జాతకా లంకారం, గృహవాస్తుదీపిక, 1963లో అధికక్షయమాస మీమాంస, పంచాంగ భేదములు (దృక్సిద్ధాంతావశ్యకత, వాస్తుశాస్త్ర వివేకము1 రచించారు. ఇక్కడ వాస్తుశాస్త్ర వివేకం గురించి ఒకమాట చెప్పాలి. వాస్తుకు సంబంధించి సర్వ గ్రంథముల సారం, (200 గ్రంథాలపై పరిశోధన) వాస్తుశాస్త్రవివేకం, తాము చూసిన గ్రంథాలన్నిటిని అందులో పేర్కొన్నారు. ప్రముఖ వాస్తుశాస్త్రజ్ఞుల మాటలలో ఇది వాస్తుశాస్త్రానికి సంబంధించిన ఎన్‌సైక్లోపిడియా. 1966లో దైవజ్ఞ వల్లభము, 1967 భావార్థరత్నాకరం, 1970, 76,78లలో వాస్తుశాస్త్ర వివేకము 2,3,4భాగాలను రచించారు. 1990-92లో జ్యోతిశ్శాస్త్రప్రామాణిక గ్రంథంగా చెప్పబడిన బృహత్పరా శరహోరాశాస్త్రమును. పూర్తి వివరణలతో అందులోని పాఠాంతరాలు. వాటిపై వివిధ శాస్త్రకారుల అభిప్రాయలు, వివరణలో ప్రమాణిక గ్రంథంగా 1,2,3భాగాలను రచించారు. 1995 శతయోగ మంజరి, 2010లో ముహూర్తచింతామణి, 2013 బృహత్పరాశర 4వభాగాన్ని వ్రాసారు. ఇంకా రెండు భాగాలుగా పరాశరహోరను వివరణ చేయవలసి ఉన్నా మిగిలిన కార్యభారంతో పూర్తి చేయలేకపోవడం మన దురదృష్టంగా చెప్పవచ్చును. ఇదే సమయంలో తిరుపతిలోని సంస్కృత విద్యాపీఠ్ వారికి అనేక సంస్కృత గ్రంథములను పరిష్కరించారు.

శ్రీశాస్త్రిగారికి గుర్తింపు-ప్రముఖ ఇంగ్లీషు జ్యోతిష పత్రిక సంపాద కులైన శ్రీబి.వి.రామన్‌గారు అనేక సందర్భాలలో శ్రీశాస్త్రిగారి అభిప్రాయాన్ని ప్రామాణికంగా తీసుకునేవారు. కొంతకాలం ఇంటర్నేషనల్ అస్ట్రలాజికల్ సంస్థలకు వివిధ స్థాయిలలో సేవలందించేవారు. అనేక అంతర్జాతీయ జ్యోతిష సమావేశాలకు అధ్యక్షులుగా, ప్రధాన ప్రసంగీకులుగా ఖ్యాతి వహించారు.

పత్రికా స్థాపన-దృక్సిద్ధాంత పంచాంగ ప్రచురణ

1964లో జ్యోతిషవిజ్ఞాన కేంద్రము అనే సంస్థను స్థాపించి జ్యోతిష విజ్ఞానపత్రిక అనే త్రైమాసిక పత్రికను దీనితోపాటు శాస్త్రీయ దృక్సిద్ధాంత పంచాంగాన్నిప్రచురణ ప్రారంభించారు 2014నాటిని 50సంవత్సరాలు పూర్తిచేసుకుని ఈనాటికి బహుళ ప్రాచుర్యంలో ఉండడం గమనార్హం. అప్పటి నుండి పంచాంగ ప్రచురణ, సిద్ధాంతము, అయనాంశ పరిశోధనను ఎంతో మక్కువతో చేసేవారు. జ్యోతిష వాస్తు శాస్త్రములపై నిర్దుష్టముగా నుండునట్లు ప్రాచీన గ్రంథములను ఆధునిక కాలాను గుణంగా సమన్వ యపరిచిశాస్త్ర పురోభివృద్ధిని సాధించు టకు కృషిచేయాలనే సంకల్పంతో 1989 లో "**విశ్వవిజ్ఞాన ప్రతిష్ఠానమ్**" అనే పేరుతో మరో సంస్థను స్థాపించి

పండితులతో సమావేశాలు, జ్యోతిషం వివిధాంశములపై సెమినార్లు పెట్టడం, అనేక విషయాలపై లఘుపుస్తకము లను ప్రచురించడం విద్యార్థులకుఉప యోగపడే విధంగా వాటిని ఉచితంగా పంపిణీచేయడం వంటి అనేక కార్యక్ర మాలను నిర్వహించేవారు.

విదేశీ పర్యటన–1995లో శ్రీమహర్షి మహేష్ యోగి, హాలండ్‌వారి ఆహ్వానముపై హాలెండ్, జర్మనీ దేశములలో పర్యటించి వారి యూనివర్సిటిలో వాస్తు శాస్త్రములో అనేక ప్రసంగాలు చేయడమే కాకుండా పాఠములను బోధించడం జరిగింది.

గౌరవ పురస్కారాలు–దేశంలోని ప్రముఖ సంస్థలు లెక్కకుమించి బిరుదములతో సత్కరించడం జరిగింది. వీరిలో రీజనల్ ఇంజనీ రింగ్ కళాశాల, వరంగల్, మద్రాసు తెలుగు అకాడమీ, అజోవిభో కందాళం ఫౌండేషన్, తెలుగు విశ్వవిద్యాలయం, తిరుమల తిరుపతి దేవస్థానములు రాష్ట్రీయ సంస్కృత విద్యాలయం వంటి సంస్థలు శ్రీశాస్త్రిగార్ని సగౌరవంగా సత్కరించడం జరిగింది. రాష్ట్రీయ సంస్కృత విద్యాపీఠం, తిరుపతివారు **"వాచస్పతి"** మరియు **"మహా మహోపాధ్యాయ** వంటి బిరుదులతో సత్కరించగా, వీరి ప్రతిభను గుర్తించిన భారత ప్రభుత్వం, నాటిమేటి రాష్ట్రపతి అబ్దుల్ కలాంగారి చేతుల మీదుగా **"రాష్ట్రపతి పురస్కారము"** ఇచ్చి సత్కరించింది.

ఈనాడు జ్యోతిశ్శాస్త్రంలో ప్రముఖులుగా గుర్తింపు పొందినవారు ప్రత్యక్షంగానో పరోక్షంగానో శ్రీశాస్త్రి గారిని తమ గురువులుగా చెప్పుకుంటారు. శ్రీశాస్త్రిగారి రెండవ కుమారుడు శ్రీమధుర పాలశంకరమూర్తిశర్మ వారి వారసత్వ ప్రతినిధిగా పంచాంగ నిర్మాణము, పత్రికా నిర్వాహణ సమర్ధవంతంగా నిర్వహిస్తున్నారు. శ్రీశాస్త్రిగారు వృద్ధాప్యంచే కొంతకాలంగా కార్యనిర్వా హణను తగ్గించుకున్నా ఏ సమయంలోనైనా శాస్త్రపరమైన సందేహాలుంటే వాటిని వివరణాత్మకంగా తెలియచేయ డానికి మహా ఉత్సాహం చూపేవారు. శిష్యులెవరైనా ఏదైనా విషయాన్ని గురించి అడిగితే భోజనాదులను మర్చిపోయి పాఠం చేప్పేవారు. ఇది నాకు ప్రత్యక్షమైన అనుభవం. శాస్త్రాంశ మంటేనే అలసటను మర్చిపోయే వారు. శ్రీశాస్త్రిగారి గురించి చెప్పుకోదగిన మరో అంశము. వారిధారణా శక్తి. ఎప్పుడో చదివినదానిని సైతం గుర్తుంచు కునేవారు. మాకు పాఠం చెపుతున్న సందర్భం లో ఆ శ్లోకం ఏగ్రంథంలో ఎన్నవ పేజీలో, ఎన్నవ లైనులో ఉందో చెపుతూ వివరించేవారు. ఆయన సజీవ గ్రంథాలయమనే చెప్పవచ్చును. తమ జీవితకాలంలో ఎంతో శ్రమకోర్చి ఎంత ఖరీదు నైనా భరించి ఆయా గ్రంథాలను సంపాదించేవారు. ఇందులో సిద్ధాంత, జ్యోతిష, వాస్తు, ధర్మశాస్త్ర, పురాణ, నిఘంటు, ఖగోళశాస్త్ర, వైద్య భాషా శాస్త్ర గ్రంథములను సుమారు 15వేల వరకు సేకరించారు. 70సంవత్సరముల వచ్చినా ఎడ్వాన్స్‌డ్ మేథమెటిక్స్‌పై పాఠాలను చెప్పించుకునేవారు.

సేవానిరతి–ఇంత ప్రతిభ కలిగినవారైనా తనకు వచ్చింది స్వల్పమనే వినయంగా చెప్పుకునేవారు. వీరు సేకరించిన గ్రంథములు అందరికి అందుబాటులో ఉండాలనే ఉద్దేశంలో విధంగా రాజమహేంద్ర వరంలోని శ్రీవిరించి ట్రస్ట్‌వారి నిర్వాహణలో నడుపబడే గ్రంథాల యానికి ఇవ్వడం జరిగింది. ఏదోక విధంగా సంఘానికి ఉపయోగపడాలనే తలంపుతో మార్చినెలలో దేహం సహకరించకపోయినా ఏ.కే.సి కళాశాలలోని విద్యార్థుల మంచి నీటివసతి కోసం లక్షరూపాయిలను తమ సంస్థ నుండి విరాళం ఇప్పించారు

ఇంతవరకు చెప్పుకున్నది కేవలం రేఖామాత్రమైన పరిచయమనే చెప్పవచ్చును. ఆఖరిక్షణంవరకు శాస్త్రం కోసం తమ జీవితాన్ని వెచ్చించిన శ్రీశాస్త్రిగారిని గురించి ఎంత చెప్పుకున్నా తక్కువే. తాను నిజమని సమ్మిన విషయంలో ఎన్ని ప్రతిబంధకాలు ఎదురైనా ఒంటరి పోరాటం చేసిన ధీశాలి. ఆయన జీవితం ఎంతో మందికి ఆదర్శమైనదని ఈ కారణంగా వారు ప్రాతఃస్మరణీయులని తెలియచేయడంలో సందేహం లేదు. శ్రీశాస్త్రిగారి పవిత్రాత్మకు శాంతి కలగాలని ప్రార్థిస్తున్నాను. వీరి కుటుంబసభ్యులకు నా ప్రగాఢ సంతాపాన్ని తెలియ చేస్తున్నాను. నాకు ఈ అవకాశం కలుగచేసిన ఈ పత్రికా సంపాదకులు మరియు కార్యవర్గసభ్యులకు నా హృదయ పూర్వక నమస్కారాలు తెలియచేస్తున్నాను.

నిజమైన దైవజ్ఞుడు మధురవారు

గౌడవర్తి సంపత్‌కూమార్ అప్పాలాచార్యులు.

మధురవంశోద్భవం దివ్యం జ్యోతిర్విజ్ఞాన భాస్కరం
కృష్ణమూర్తీతి విఖ్యాతం వాచస్పతిగురుమ్భజే॥

దైవజ్ఞుడు లేదా జ్యోతిష్కుడు జాతక ఫలితములను జాతకచక్రం చూసి పృచ్ఛకునికి వివరిస్తాడు. కొందరు జ్యోతిష్కులు జాతకచక్రం చూసినవెంటనే స్ఫురణతో చెప్పగలుగుతారు. కొందరు జాతకబలాబలాలను పరిశీలించి చెపుతారు. ఇందులో రెండవ విధానము కష్టమైనది. జ్యోతిష్కులు చెప్పే సమాధానం వల్ల కొన్ని కుటుంబాల భవిష్యత్తు ఆధారపడి ఉంటుంది. పొరపాటు చేస్తే ఆ దోషప్రభావం జ్యోతిష్కుని పుణ్యఫలం పై పడుతుంది. ఇది ప్రమాదకరమే కాకుండా బాధ్యత లేకుండా చెప్పే ఫలితాలు ఆవతల వ్యక్తికి మనోవేదనను కలిగిస్తుంది. అందువలన దైవజ్ఞుని లక్షణాలు మనకు చెప్పి ఉన్నారు.

అసమర్థుల పుణ్యమా అని నవ్వులపాలైపోతున్న జ్యోతిర్వాస్తు రంగాలను పరిరక్షించడానికి వీటి శాస్త్రీయతను చాటించడానికి జ్యోతిష విజ్ఞాన కేంద్రం, విశ్వ విజ్ఞాన ప్రతిష్ఠానం వంటి సంస్థలను స్థాపించి తమ జ్యోతిష విజ్ఞాన పత్రిక ద్వారా 52సం.రాలనుండి అశాస్త్రీయ ఆచారాలను సిద్ధాంతములను ఖండిస్తు ఈ శాస్త్రీయతను కాపాడుతున్న సాహితీమూర్తి కీర్తిశేషులు బ్రహ్మశ్రీ మధుర కృష్ణమూర్తిశాస్త్రి గారు.

బ్రహ్మశ్రీ మధుర కృష్ణమూర్తిశాస్త్రిగారు– ఆ పేరు వింటేనే "బృహత్సంహిత", "బృహజ్జాతకము", "నారద సంహిత", వశిష్ఠసంహితాది గ్రంథములలో చెప్పిన దైవజ్ఞ లక్షణాలు కొన్ని...కాదు కాదు అన్ని లక్షణాలు మనకు కనబడతాయి. ఒక్కసారి వాటిని మనం పరిశీలిద్దాం.

త్రిస్కంథజ్ఞో దర్శనీయః శ్రౌత స్మార్త క్రియాపరః
నిర్దాంబికః సత్యవాదీ దైవజ్ఞో దైవవిత్ స్థిరః
శాంతో వినీతః శుద్ధాత్మాదైవ బ్రాహ్మణ పూజకః
విముఖః పరనిందాసు వేదపాఠీ, జితేంద్రియ.(నా.సం)

దైవజ్ఞుడు సిద్ధాంత, సంహిత, హోరా స్కంథాలలో పండితుడై ఉండాలి.

మా మధుర గురువుగారు సిద్ధాంత భాగాన్ని క్షుణ్ణంగా అనేక సంవత్సరాలు కాశీలో పరిశోధన చేసి చదివి వారి గురుపరంపరగా వస్తున్న "**ఛాయార్క సంస్కృత కరణార్క అయనాంశలు**" ప్రామాణికమైనవి అని ఆనాడే నిరూపించారు. ఆ అయనాంశల కన్నా ఇతర అయనాంశలు ఏవైనా ప్రామాణికమని నిరూపిస్తే వాటిలోకి మారడానికి మేము సిద్ధమే అని గురువుగారే కాకుండా వారి గురువులు **శ్రీపాద వేంకటరమణ దైవజ్ఞ**గారు కూడా చెప్పారు. కాని ఈనాటికి ఎదురు చెప్పలేక వెనుక కారుకూతలు కూస్తున్నారు. కొంతమందైతే మీ గురువుగారి సిద్ధాంతం సరియైనదే కాని దానిని ఆచరిస్తే మాకు భుక్తి గడువదు సరికదా అందరిలో మనం వేరుగా కనిపిస్తాం అంటు వారు మాత్రం రహస్యంగా గురువుగారి సిద్ధాంతం వాడుతూ ఉండేవారు.

సంహితా భాగాన్ని అంత క్షుణ్ణంగా పరిశీలించిన వ్యక్తి మరొకరులేరు. **బృహత్సంహిత**పై పలు వ్యాఖ్యానాదులు పరిశీలించి ప్రజలకు ఉపయోగపడే విధంగా వర్షపాతాన్ని ఎలా గణన చేయాలో చూపించారు. ప్రతి గ్రంథాన్ని క్షుణ్ణంగా చదివి వాటికి ఎన్నేసి వ్యాఖ్యానాలు ఉన్నాయో, అవి ఎక్కడ లభిస్తాయో తెలుసుకొని అవి ఎంత ఖర్చైనా తెప్పించి, చదివి వాటిని విమర్శచేసి ఆ

గౌడవర్తి సంపత్‌కూమార్ అప్పాలాచార్యులు. M.Tech(CSE),M.A(Astro),MISTE, MCSI,MIACSIT,MIAENG – వృత్తిరిత్యా లెక్చెరర్ అయినా వాస్తు, జ్యోతిషం, స్మార్తంలో , ధర్మశాస్త్రములలో విశేషమైన కృషిచేస్తున్నారు. మధుర వారిని తమ గురువుగా సంపూర్ణంగా విశ్వసించి వారి మార్గంలో ప్రయాణిస్తున్నారు. CELL: 93935 69333

గ్రంథకర్తకు తన అభిప్రాయాలు చెప్పి ప్రశంసలు పొందేవారు.

దాంభికుడు కాకూడదు–మధురవారు ఎప్పుడు ఆడంబరాలకు పోలేదు. అది వారిని చూస్తేనే మనకు అర్థం అవుతుంది. తిరుపతి సంస్కృత విద్యాపీఠం వారు గురువుగారిని సన్మానించే సమయంలో వారు మీలాంటి పండితుడిని చాలా ఆలస్యముగా గుర్తించామని, క్షమించమని కోరారుట. అనేక విశ్వవిద్యాలయాలు గౌరవ డాక్టరేటు ఇస్తామంటే సున్నితంగా తిరస్కరించారు. ఇవి వారి నిరాడంబరతను తెలియచేస్తాయి. జ్యోతిష. వాస్తు, మంత్ర, ధర్మశాస్త్రమునకు సంబంధించి 5వేలకు పైగా గ్రంథాలు చదివినట్లు, ఇంకా అనేక గ్రంథాలు చదువవలసి ఉన్నాయని నాతో చెప్పేవారు. గురువు గారు మీరు చాల సమస్యలకు పరిష్కారాలు చెపుతు న్నారంటే నేను ఎక్కడండి తిరుపతిలో అయ్యంగారు అనేవారు ఉండేవారు, వారికి రిక్షాలో ఉత్తరాలు వచ్చేవిట వాటికన్నిటికి సమాధానాలు చెప్పేవారు అని నిరాడంబర స్వభావాన్ని చూపేవారు.

సత్యమే పలకాలి– వారి సిద్ధాంత శాస్త్రవిషయాలలో ఏనాడు అసత్యం పలకలేదు. శాస్త్రం ఎలా చెప్పిందో అది చెప్పి కొందరికి వ్యతిరేకులైనారు. ఉదాహరణకు సాక్షి టి.విలో ధనిష్ఠ నక్షత్రములో వివాహం చేయవచ్చని ఒక పంచాంగకర్త, చేయకూడదని గురువుగారు, వీరిద్దరి మధ్య వాదోపవాదాలు జరిగితే "విద్యామాధ వీయం" అనే గ్రంథం ఆధారంగా చూపి 20పుటల వ్యాసాన్ని ప్రచురించి వారి నోటికి కళ్ళెం వేసారు. మా పెదనాన్న గారైన శ్రీరంగవరదాచార్యస్వామి "ఏమండి గురువు గారు మన పూర్వ పంచాంగాల్లో ధనిష్ఠా నక్షత్రంలో వివాహం ఇచ్చారు కదండి అంటే, అప్పటికి ఆ గ్రంథం చదవలేదు కావునా పొరపాటై ఉంటుంది. అని నిర్మొహ మాటంగా ఒప్పుకున్నారు. వరాహమిహిరులు 499–505చెందినవారని, కేలండర్ రిఫార్మేషన్ వారు నిర్ణ యించిన 285సం.తప్పని, అలాగే "జ్యోతిర్విదాభరణం" కాళిదాసు వ్రాసింది కాదని ప్రమాణాలు చూపించారు.

శ్రీమజ్జగద్గురు ఆదిశంకరుల జయంతి "తిథివిచార సాగర మథనం" అనే వ్యాసాన్ని ముద్రించి శ్రీశంకరుల జయంతి "వైశాఖ శుద్ధ పంచమి" కాదని "**వైశాఖశుద్ధ దశమి**" అని ప్రమాణాలు చూపించారు.

శ్రౌత స్మార్త క్రియలు సక్రమంగా చేసేవారు కావాలి మధురవారు ఏనాడు నిత్యానుష్టానాన్ని వదలలేదు.నేను సాయం కాలం ఫోన్



MODERN ASTROLOGY

Dear Sir,

We are very sorry to learn of your father's passing away. Please accept our sincere Condolences. Your father was one of the most towering traditional Siddhantis of modern times. I met him last at Vishaka patnam at Dr.Sivananda Murthy.'s conference on Mundane Astrology in 2010 or so when he whole-heartedly blessed me. He always had a great fondness for me as the daughter of Dr.B.V.Raman whom he loved very much. In the passing away of your revered father, the world of Astrology has suffered a huge loss.

I do hope you will carry on the work of your great father and your journal will continue to enlighten astrology enthusiasts. I pray God to give you and other family members, especially your dear mother. strength to bear this loss.

Gayatri Devi Vasudev
Editor

డా.బి.వి.రామన్‌గారి కుమార్తె మోడరన్ అస్ట్రాలజీ సంపాదకురాలు శ్రీమతి గాయత్రి వాసుదేవ్‌గారి సందేశం

చేసే సమయంలోకూడా వారు జపం చేసుకుంటూ ఉండేవారు. సహస్రగాయత్రి జపించి కాని ముహూర్తం నిర్ణయించేవారు కాదని ధన్వంతరివాణి ఏప్రియల్ 2014సంచికలో "**నమ్మ శక్యంగాని యదార్థ సంఘటన**" అని రిటైర్డ్ ఐ.ఏ.యస్ అధికారి **డా.పి.వి. ఆర్కే ప్రసాదుగారి** వ్యాసం చదివితే అర్థం అవుతుంది. అందు నేమాని సుబ్బారావుగారికి గాయత్రి అమ్మవారు "రాజమండ్రి వెళ్ళి అక్కడ మధురకృష్ణమూర్తి శాస్త్రి సిద్ధాంతిని కలుసుకో ఎప్పుడు చేయాలో ఆయన ముహూర్తం నిర్ణయిస్తారని, అది ఈ సహస్రాబ్దిలో 5వ సంవత్సరంలో 5వనెలలో 5రోజుల కార్యక్రమంగా గాయత్రీయజ్ఞం జరగాలని ఆదేశించగా, అమ్మ ఆదేశాను సారం నేమాని సుబ్బారావుగారు మధుర వారిని కలువగా గురువు గారుకూడా సహస్రగాయత్రి జపించేసి ముహూర్త నిర్ణయించగా, అది జనవరి 2005 మే11నుండి 15వరకు 5రోజులు పాటు విశాఖ పట్టణం లో బుల్లయ్యా కాలేజీ గ్రౌండ్‌లో జరిగిందని అందులో వ్రాసారు. దేశంలో అనేకమంది పండితులుండగా గాయత్రి మాత మధురవారినే చెప్పడంలో అంతరార్థం ఏమిటో? ఈ సంఘటన మా పెదనాన్న శ్రీమాన్ కుమాండూరి శ్రీరంగ వరదాచార్యులుగారు కూడా చెప్పడం జరిగింది. వారిద్వారానే గురువుగారితో నాకు పరిచయం ఏర్పడింది.

ఇతరులను నిందించరాదు– నాకు తెలిసి శాస్త్రిగారు ఏనాడు ఎవరిని శాస్త్రపరమైన విమర్శ తప్ప వ్యక్తిగత విమర్శలు చేసెరగరు. శ్రీపియస్ శాస్త్రిగారు తమ జైమిని సూత్రాల గ్రంథంలో "ఎన్.సి.లాహిరి అయనాంశ తప్పు అయినప్పటికి బహుళ ప్రచారంలో ఉంది కనుక ఇందు లాహిరి అయనాంశలు వాడుతున్నానని చెప్పడం చాలా విచారకరమని బాధపడ్డారు. భద్రాచల శ్రీరామనవమి కళ్యాణ విషయంలో ఆస్థాన అధర్వణవేదపండితులు శ్రీగుదిమెళ్ళ కృష్ణమాచార్యులుగారితో వాదోపవాదాలు జరిగిన సందర్భంలో వారు చూపిన ప్రమాణాలతో ఏకీభవించి గురువుగారు అందరి సమక్షంలో మీరు నాకు ఈ ప్రమాణాలు ముందే చూపించవలసింది నేను వాటిని గమనించలేదని ఒప్పుకున్నారు. శ్రీకృష్ణమాచార్యులుగారు మీగురువుగారితో వాదన ఆనందం కలిగించిందని వారికి తెలియని విషయాలు తెలియవనడం సవినయంగా ఒప్పుకున్నారని వారు చాలా గొప్ప పండితులని కొనియాడారు.

ఇంద్రియాలకు లోబడినవారు, దైవరాధనచేసే వారై ఉండాలి– ఆచార వ్యవహారాలు ఆహార నియమాల విషయంలో గురువుగారు చాలా శ్రద్ధ చూపించేవారు. 2012నుండి ఆరోగ్యం కొంచెం క్షీణించింది.గురువుగారి ఆరోగ్యం విషయంలో వారి కుమారులైన బ్రహ్మశ్రీ పాలశంకరశర్మగారు ప్రత్యేక శ్రద్ధ తీసుకుని వారిని గాజుబొమ్మలా కాపాడి, వారిమీద వత్తిడి చేయకుండా పంచాంగం మరియు పత్రిక వ్యవహారాలు చూసేవారు.

దైవారాధనలో మేము కొన్ని సమస్యలు చెపితే వాటికి చక్కటి పరిహారాలు చూపేవారు. నిత్యం సదా రామనామ స్మరణలో ఉండేవారు. భద్రాచలం రామచంద్ర మూర్తి అనుగ్రహం లేదని నాచే స్వామివారికి వస్త్రాలు పంపగా మేము స్వామివారి శేషవస్త్రాలు,ముత్యాల తలంబ్రాలు ప్రసాదం అందజేస్తే రామయ్య అనుగ్రహం ఈ విధంగా ఉందని సంతోషపడ్డారు.

ప్రశ్న శకునశాస్త్రం తెలిసి ఉండాలి– వరాహమిహిరుని దైవజ్ఞవల్లభం తెలుగులోకి అనువాదం చేసారు. గురువుగారి గొప్పతనం ఏమిటంటే మనం ప్రశ్న వేస్తే వెంటనే పంచాంగం దగ్గరపెట్టుకుని లగ్నం కట్టి సమాధానం చెప్పేవారు. ఇప్పటివారిలా లగ్నాంత కాలాలు చూడరేమిటండి అని ప్రశ్నిస్తే గణితం మర్చిపోతామని చేప్పేవారు.

శకునశాస్త్రంపై ప్రామాణిక గ్రంథమైన "వసంత రాజశకునం" వారి శిష్యులైన మారేపల్లి వీరేశ్వరశర్మ గారిచే తెలుగులో అనువాదం చేయించారు. ఈ విషయములో ఎంత మంచి ముహూర్తం నిర్ణయించినా శకునం చూసి ఆచరించాలి అనేవారు.

ఈ విధంగా ప్రామాణిక గ్రంథాల్లో చెప్పిన దైవజ్ఞ లక్షణాలు పుణికి పుచ్చుకున్నవారు మా గురువుగారు.

వాస్తుశాస్త్రంపై భారతదేశంలోనే ప్రామాణిక గ్రంథంగా చెప్పబడిన దానిని గురించి నేను ప్రస్తావించగా నాకు ఒక ఆశ్చర్యకరమైన సంఘటన తెలియ చేసారు. ఆ గ్రంథం చదివి ఆ రచయితకు దక్షిణ భారతదేశంలో వాడుకలోనున్న 500పదాలు పంపగా వారు చాలా సంతోషించి నా గ్రంథాన్ని ఇంతలా విమర్శించినవారు లేరని వారు స్వదస్తూరితో సంతకం చేసి మొత్తం పుస్తకా లను బహుమతిగా పంపించారు. వాస్తు విషయంలో ఈశాన్యంలో మరుగుదొడ్లు నిర్మించవచ్చా అని అడిగితే గురువుగారు మీకు పుణ్యాహవచనం వచ్చుకదా అందులో **"ఈశాన్యం బహిర్దిశే అరిష్ట నిరసనమస్తు"** అని ఉంది కదా మీరు ఆ సందేహం ఎందుకు అన్నారు.

మండువా ఇళ్ళకు ప్లాన్ ఇవ్వాలంటే మా గురువు గారికే సాధ్యం. 200గ్రంథాల పరిశోధనా ఫలితమే వాస్తుశాస్త్ర వివేకము 4భాగాలు. దీనిని పరిశీలిస్తే వారు వాస్తుపై ఎంత కృషిచేసారో అర్థం అవుతుంది.

వరంగల్లులో కవిశాబ్దిక కేసరి శ్రీమాన్ శ్రీరంగం నల్లాన్ చక్రవర్తుల రఘునాథాచార్యస్వామి(91)వారి సత్సంప్రదాయ సభలో గురువుగారిని సత్కరించి మీ సిద్ధాంతం ప్రామాణికమైనదని అన్నారు. జైమిని సూత్రాలపై కొంత గ్రంథాన్ని శ్రీమాన్ ఇరంగంటి రంగా చార్యులవారికి సహాయం చేసారు.

చివరగా 2011లో నన్ను మా పెదనాన్నగారు నన్ను గురువుగారికి పరిచయం చేసి వీడు ఉద్యోగం మానేసాడు ఏంచేయమంటారని అడుగగా ఇంకా ఇతనికి 30సం మా వద్ద ఉంచండి వీరిని వీరి కుటుంబా నికి మా ఇంట వసతి కల్పించి శాస్త్రం నేర్పుతామని అన్నారు. దురదృష్టమో, మా కర్మోకాని వారి ఆశీర్వచ నాన్ని సద్వినియోగపరుచుకునే అదృష్టం కలుగలేదు.

ఇలా చెప్పుకుంటూ పోతే పెద్ద గ్రంథం అవుతుంది. ఇక చివరగా, వారి తుదిశ్వాస విడిచేవరకు గురుపరం పరగా వచ్చే శాస్త్రాన్ని నమ్ముకున్న "మహామనీషి"వారు. వారు మా మధ్యలేకపోయినా వారి ఆదర్శాలు,ఆచరణలు మాతో ఉంటాయి. మేము వారి సిద్ధాంతాన్ని వదలిపెట్టే ప్రసక్తి లేదు ఎందుకంటే ధర్మో రక్షితి రక్షితః"

మధుర గురవే నమః

ఫైల్ ఫోటోస్



అస్ట్రలాజికల్ మేగజైన్ సంపాదకులు డా.బి.వి. రామన్‌గారిని సత్కరిస్తున్న శాస్త్రిగారు



జ్యోతిషవిజ్ఞాన పత్రిక రజతోత్సవములలో ప్రఖ్యాత పండితులు డా.పోతుకూచి సుబ్రహ్మణ్య శాస్త్రిగార్ని సత్కరిస్తున్న గ్రంథి సుబ్రహ్మణ్యంగారు, వేదికపై ప్రఖ్యాత ఖగోళవేత్త డా.కే.యన్.సింగ్ కలకత్తా.

మనీషి - మనస్వీ

.శ్రీ భమిడిపాటి అనంతశర్మ

ఆయా శాస్త్రాలలో పండితులు, మహాపండితులు చాలా మంది ఉండవచ్చు. వారిలో చాలామందికి ధిషణాహంకారము, మాత్సర్యము, ఆత్మస్తుతి, పరనింద స్వల్పంగానైనా కనిపిస్తాయి. కాని మహామహో పాధ్యాయ బ్రహ్మశ్రీ మధుర కృష్ణమూర్తిశాస్త్రిగారు అరుదైన మినహాయింపు. శాస్త్ర విషయములో మహా కర్కశులు. మనస్సు నవ్యనవనీత సమానము.వాక్కు సరళము, సమ్మోహనము. వాడెంత. వీడెంత, వాడికేంవచ్చును, వీడికేంవచ్చును అని వారి నోటంట నేనెప్పుడు వినలేదు.

ఆయన చనిపోవడానికి పదిహేను రోజులముందు కుర్చీ లోంచిలేస్తూ పట్టుతప్పి బోర్లాపడిపోయారు. మూడురోజుల వరకు శరీరము స్వాధీనము కాలేదు. చాలా కంగారు అయింది. నాలుగోరోజున ఇది తెలిసి నేను, నా మిత్రుడు సత్యమూర్తిగారు వారిని చూడ్డానికి వెళ్ళాము. చుట్టూ వారికుటుంబ సభ్యులు ఉన్నారు. మేం వెళ్ళి నమస్కరించగానే నవ్వుతూ పలకరించారు. మాటల మధ్యలో నా జాతకం ఓసారి చూడవయ్యా" అన్నారు. మీనోట హాస్యోక్తులు వస్తున్నాయి అంటే ఉత్సాహం వచ్చినట్లే. ఇక మీకేం భయంలేదు అన్నాన్నేను, ఇంకా ఇంతకంటే ఆయన్ని శ్రమపెట్టకూడదని నమస్కరించి సెలవు అడిగి వచ్చేసాము. శాస్త్ర విషయమంటే ఆయనకి అంత ఉత్సాహం.

ఆయన ఏన్నోప్రాంతాలు తిరిగి అక్కడక్కడ ప్రాచీన గ్రంథాలయాల్లో ఉన్న తాళపత్ర గ్రంథాలు, అముద్రిత గ్రంథాలు చూసారు. వాటినన్నింటిని కాపీలు వ్రాసుకుని తెచ్చారు. అప్పుడు జిరాక్సులు లేవు. అయన తెచ్చిన వ్రాత ప్రతుల్ని లేదా ప్రచురణకోసం ఆయన వ్రాసిన స్క్రిప్ట్ ప్రతుల్ని చూస్తే ఆశ్చర్యాశ్చర్యం కలుగుతుంది. వంద పేజీల వ్రాతల్లో ఎక్కడా, ఒక్కచోటు కూడా కొట్టివేతకాని, దిద్దడం కాని కన బడదు. దేనికి ముందు రఫ్‌ప్రతి, తరువాత ఫెయిర్‌కాపీ లేవు. మొదటి కాపీయే ఫెయిర్‌కాపీ. అక్షరాలు ముత్యాలకోవ! ఎవరైనా వెళ్ళి వాటిని చూడ వచ్చును.

ఇపుడు ఆయనలేరు. ఆయన రచించిన గ్రంథాలు, జ్యోతిష విజ్ఞాన పత్రికలో వందలాది వ్యాసాలు ఉన్నాయి. అవన్ని ఒక జ్యోతిష విజ్ఞాన భాండాగారము. ఆయన వ్రాసిన వ్యాసాలన్ని కలిపి ప్రచురించినా అదొక ఉద్గ్రంథం అవుతుంది. ఆయన వ్యాఖ్యానము చేసిన బృహత్పరాహోరా శాస్త్రములో పరాశరపద్ధతి, జైమిని సూత్రములు, యవన పద్ధతి ఇలా అన్నిటిని చక్కగా సమన్వయం చేసి ప్రదర్శించారు. ఆ వ్యాఖ్యానం చదువుకొంటే అన్ని గ్రంథాలు చదివినట్లే. అలాగే భావార్థరత్నాకరవ్యాఖ్య. ఆయన ఏదిచేపట్టిన"ముక్కస్యముక్కార్థః" అన్నట్లు వ్యాఖ్య చేయలేదు. ఆయా సందర్భములను బట్టి అనేక ఇతర గ్రంథములను ఉటంకించి సమన్వయం చేసేరు. అలాగే వాస్తుశాస్త్ర వివేకము, జ్యోతిష విశ్వవిద్యాలయంలో ఎం.ఏ విద్యార్థులకు పాఠ్యగ్రంథముగా ఉంది. అలాగే "అయనాంశ చర్చ", "పంచాంగాలలో ఇన్ని తేడా లెందుకు వచ్చాయి" బుక్‌లెట్‌లు దేనికదే ఉద్గ్రంథము. ఒంటి చేత్తో జ్యోతిష విజ్ఞాన పత్రిక ఏభైఏళ్ళు నడిపేరు. ఇది చాలా దుస్సాధ్యము. ఆయన అంటూండేవారు. "మా ఊళ్ళో శాస్త్ర పరిచయం ఉన్నవాళ్ళు కనిపిస్తే, రండయ్యా , నెలకోసారి ఏ ఆదివారం నాడో సమావేశం అవుదాం. కూర్చుని చర్చించుకుందాం అంటే ఎవరు లక్ష్యపెట్టడం లేదు" అనేవారు. నిరుత్సాహంగా. ఏం అడిగినా చెప్పే వారు కాని అడిగేవారు లేరు. ఇపుడు ఆయనలేరు. అడిగేవారు లేరు. చెప్పేవారు అసలేలేరు. వెళ్ళిపోయిన వారిని గురించి చింతింతవలసిన పని లేదు. ఆయన వచ్చేరు, తనపని చేసుకున్నారు. వెళ్ళిపోయారు. కుటుంబం పట్ల, శాస్త్రం పట్ల ఆయన చెయ్యవలసింది సంపూర్ణంగా నెరవేర్చేరు. ఆయన పూర్ణకాములు. తప్పకుండా సద్గతిని పొందుతారు. చింతించ వలసిన దంతా మన గురించే. ఏదైనా సందేహం వస్తే ఎవర్ని అడగాలి. కొండంత దిక్కు కొండెక్కింది!!.

మధురమాట- శాస్త్రబాట

శ్రీఅప్పల శ్రీనివాస శర్మ

సన్తః స్వతః ప్రకాశన్తే గుణాః నపరతోనృణామ్।
ఆమోదోనహి కస్తూర్యాం శపథేన విభావ్యతే ॥

సత్పురుషుల యొక్క గుణములు స్వతస్సిద్ధముగానే అంటే చూడగానే ప్రకాశిస్తాయి కాని ఆ గుణములను ఒకరు చెపితే తెలిసేవి(ప్రకాశించేవి)కావు. ఎలాగంటే కస్తూరం యొక్క పరిమళము వస్తూంటే యిది కస్తూరి పరిమళమే! అని చెప్పనవసరము లేనట్లుగా.

గురువుగారితో సాన్నిహిత్యవిషయములను కొన్ని అందచేయాలనే తపనతో.......

నేను 10వ తరగతి చదువుతున్న రోజులవి. 1984 జూలై, ఆగష్టునెలల్లో గుర్తులేదుకాని ఒకరోజు తెల్లవారు ఝామున 4.00ని॥లకు పాలు కొనడానికి వెళ్తొంటే గురువుగారు వారింటినుండి ఆయన ఇంటినుండి బయలుదేరారు. ఇద్దరు పాలు కొనుక్కుని నడుచుకుంటూ రావడం జరిగింది. అదే మొదటి పరిచయం. ఆ పరిచయంలోనే వారిదృష్టినాపై పడడం ఆ సమయమే దేవతాసంచార అవటం వలననే కాబోలు నేనువారికి సన్నిహితుడనై శిష్యుడనై, దత్తపుత్రుడనిపించుకోవడం నా పూర్వజన్మ సుకృతం.

ఈ పరిచయం 3,4నెలలపాటు జరిగింది. నాపై వారి కటాక్షవీక్షణము పడడం, ఒరే అబ్బాయి ఏం చదువుతున్నావు, ఎన్ని ఎక్కాలొచ్చు, జ్యోతిషం నేర్చుకుంటావా అని అడగడం ఒకే సమయంలో జరిగాయి. రోడ్డు మీద పరిచయం కాస్తా యింటిగేటువరకు, ఆ తరువాత యింట్లో వరకు ప్రవేశించడం నా అదృష్టానికి పునాది. 1985లో జ్యోతిశ్శాస్త్ర విద్యాభ్యాసం ప్రారంభము కూలంకషంగా జాతకపరిశీలనచేసి నీకు జ్యోతిషం వస్తుంది, మంచి పండితుడివి కాగలవు, నువ్వు ఇక్కడ ఓరియంటల్ కాలేజీలో సంస్కృత వ్యాకరణం చదువుతూ జ్యోతిషం నేర్చుకో అని ఆదేశించారు.

మా గురువుగారి ఆశీః ఫలం వలన బి.ఏ(ఓ.యల్) చదువుతూ శాస్త్రం నేర్చుకుంటుండగా డిగ్రీఫైనల్లో ఒక పరీక్ష రాయడం మానేసా. ఎందుకంటే వారినుండి దూరమైపోతానని. యిలా 2సం.లు మానేసా. ఒకరోజు ఉదయం -ఏరా ఆ డిగ్రీ పరీక్షపూర్తి కావట్లేదు. ప్రిన్సిపల్ గారితో మాట్లాడమంటావా! ఏమిటి అన్నారు. నా గుండెల్లో రాయిపడింది. యికనాకు స్థానచలనమే అనుకుని మౌనంగా ఉన్నా! ఎందుకు ఆ పేపరు పూర్తి కాలట్లేదో చేప్తేనే నీకు పాఠం లేకపోతే ఇంతే! అన్నారు.

నువ్వు డిగ్రీ పూర్తిచేసి, తిరుపతి విద్యాపీఠంలో చదివి సర్టిఫికెట్ సంపాదించు. భవిష్యత్తులో నీవు టీచరు అవుతావు. యీ వృత్తిని చేసుకో అన్నారు. డిగ్రీ పూర్తి చేయడం, వారి ఆశీస్సులతో రాష్ట్రీయ సంస్కృత విద్యాపీఠంలో ఎం.ఏ.బి.ఈడి పూర్తిచేయడం జరిగింది. వారి మధుర వాక్కులతో యిప్పటికి లెక్చరర్గానే పనిచేస్తూ ఉండడం జరిగిపోతోంది.

మధుర భాషణములు-మధురమైన భూషణములు

విద్య నేర్చుకోవాలంటే ఎలా చదవాలో తెలుసుకోవాలంటే వారి భాషణం-ఒక మధుర భూషణం.

ఎవరొచ్చి ఏమి అడిగినా వారి మనస్సు నొప్పించకుండా వచ్చినవారిలో మార్పు కలిగింపచేసే మాటతీరు మహాద్భుతం.

శాస్త్రమార్గాన్ని నిర్దేశింప చేసుకొని, ఆ మార్గంలోనే నడచిన మహా మనీషి -మధుర-ఎవరైనా ఏదైనా ప్రశ్నవేస్తే సమాధానం చెప్పి, చూపించేవరకు నిద్రపోని వ్యక్తి-ఇది పండితులకు పరాకాష్ఠ.

కొన్ని ఉదాహరణలు-వారి శిష్యరికంలో ఉండగా 1990లో గోలి నరసింహరావుగారికి, గురువుగారికి మంచి స్నేహం. రావుగారు సామర్లకోట షుగరుఫ్యాక్టరీ

అప్పల శ్రీనివాస శర్మ M.A.B.Ed-పురాతన పద్ధతిలో గురువుకి ప్రత్యక్షసేవ చేయడమే కాకుండా, వారి దత్త పుత్రునిగా అభిమానం పొంది, జ్యోతిషం, సిద్ధాంత, వాస్తు, మొదలైన శాస్త్రములను నేర్చుకున్నారు. ప్రస్తుతం సంస్కృత లెక్చరర్గా పనిచేస్తూ జ్యోతిశ్శాస్త్ర సేవచేస్తున్నారు. CELL: 99122 98669

మేనేజరు అయినప్పటికి అమరాన్ని నెమరువేసి సాహిత్యం, జ్యోతిశ్శాస్త్రంలో మంచి పట్టును సంపాదించారు. ఆయనకు ఏ ప్రశ్నకి సమాధానము కావాలన్నా ప్రత్యేకంగా రెండుగంటలు పాటు ఉండి తెలుసుకొని వెళ్ళేవారు. ఆయనొకసారి ఒక కుర్రవాడి జాతకం చూసి వీడికి 21వ సం.రంలో అమెరికాలో ఉద్యోగం వచ్చింది. వారం రోజులుగా పరిశీలన చేస్తున్నా అంతు చిక్కడం లేదు.ఎట్లు రాజయోగం కలిగింది అని ప్రశ్న వేస్తే-వెంటనే జాతకం చూసి వెనక్కు తిరిగి అలమార లోంచి ఒక చిన్న పొట్టి పుస్తకం "మనుష్యజాతకం" అనే గ్రంథంతీసి గ్రహస్థితి యిలా ఉంటే యిలాంటి రాజయోగము కలుగుతుందని అనగానే ఆయన ఒక్క సారి లేచి సాష్టాంగనమస్కారం చేసి ఏమి జ్ఞాపకశక్తి మీది అని ఆశ్చర్యచికితులైనారు.

మరోసారి వారి మేనమామగారు-శాస్త్రిగార్ని-ఏరా భరణీ నక్షత్రములో వ్యాపార ముహూర్తం పెట్టావు. ఎక్కడ ఉంది ఆ వాక్యం అని అడిగితే- ఏ మాత్రం ఆలస్యం చేయకుండా "ముహూర్తచింతామణి" తీసి ఆ వాక్యాన్ని చూపించి యిదిగో! యిందులో ఉంది అదే రాశాను తప్పంటావా! అనగానే వారికి ఏమనాలో అర్థం కాలేదు. యిదీ శాస్త్ర అవపోశనంటే.

ఒకరోజు రాత్రి 10.30కి గ్రంధి సుబ్రహ్మణ్యంగారనే ఒక గొప్ప వ్యాపారవేత్త వచ్చి "అయ్యా మా మేనల్లుడు సాయంత్రం యింట్లోంచి వెళ్ళిపోయాడని" ప్రశ్నిస్తే ప్రశ్నాకాలం నిర్ణయించి- వీడు ప్రస్తుతం చాలా దూరంగా ఉన్నాడు -బంధింపబడి ఉన్నాడు. ప్రాణాపాయం ఏమిలేదు కాని 6మాసాల తరువాత కాని బంధవిముక్తి జరిగేలా లేదని చెప్పి పంపించారు. ఆ కుర్రవాడు 6మాసాల 18రోజుల తరువాత సాయంత్రం 4.30కి యింటికి రాగానే గ్రంథివారు ఫోన్‌చేసి మా మేనల్లుడు వచ్చేసాడు అని ఆనందంగా చెప్పారు.

కళలు నేర్చుకుంటేనే కాని రావు-

కాని వీరితో సాహచర్యం చేస్తే జీవితానికి ఏ విధమైన కళంకం రాకుండా "జీవితకళ"ని ఎలా పోషింపచేసుకోవాలో అర్థం అవుతుంది.

ఉదా. జటావల్లభుల పురుషోత్తమశాస్త్రిగారు చెప్పినట్లు "జీవితకళ" అనే శ్లోకం వీరికి సరిపోతుంది.

న ద్వేష్మి నిందన్తమపి ద్విషన్తం
నిన్దన్ సతుష్టిం నితరాంలభేత !
దానేన సంతోషయితుంనశక్తః
పరానపీత్థం పరితోషయేయమ్॥ అని

ఇతరులు నన్ను నిందించినా, ద్వేషించినా నేను ఏమి అనను. వారు నిందించి ద్వేషించి ఆనందాన్ని పొందుతున్నారు. దానంతో సంతోషింపచేసే శక్తినాలో లేదు. కాని యితరులని ఈ విధంగా కూడా సంతోషపెట్టవచ్చని అర్థం.

దీనికి ప్రత్యక్ష ఉదాహరణ గుంటూరుజిల్లాకు చెందిన ఒక పంచాంగకర్త శాస్త్రిగారిని తన పంచాంగంలో అనరాని మాటలతో దూషిస్తే చాలామందికి కోపం వచ్చి పరువునష్టం దావా వేయమని ప్రోద్బలం చేసారు. శ్రీశ్రీపాద సుబ్రహ్మణ్యం గారు ఆవేశం పట్టలేక ఉత్తరం వ్రాసారు కూడా! ఇంత విషయాన్ని తెలిగ్గా తీసుకుని నన్ను తిట్టి ఆనందపడితే వారికి మోదం కలుగుతుందని భావించి ఉంటారు. వారి కోరికను నేనెందుకు కాదనాలి. అయితే యీశ్వరేచ్ఛ ఇలా ఉంటే కాదనడానికి మనమెవరని అందరిని శాంతింపచేసారు.

వీరితో సాహచర్యం చేస్తే పై విధంగా "జీవితకళ" రావడంలో సందేహం లేదు.

క్షణశః కణశశ్చైవ విద్యామర్థంచ సాధయేత్ అనేవారు క్షణం విడిచిపెట్టకుండా ఎపుడు శాస్త్రసాధనలోనే తన్మయత్వాన్ని పొందేవారే కాని -అర్థానికి(ధనానికి) సాధన చేసేవారు కాదు. ఈ మాట జగద్విదితం కదూ!



మరి ధైర్య-సాహసములంటే-వారికే చెల్లు.

భర్తృహరి సుభాషితంలో

నిందంతు నీతి నిపుణా యదివాస్తువస్తు
లక్ష్మీః సమావిశతు గచ్ఛతు వాయధేష్టమ్ ।
అద్యైయవా మరణమస్తు యుగాన్తరేవా
న్యాయ్యాత్పథః పదం న ప్రవిచలన్తి ధీరాః॥

ధీరుల స్వభావము ఎలాగుంటుందంటే-నీతి, నిపుణులు నిందించినా, స్తుతించినా-లక్ష్మీ (ధనము) వచ్చినా, స్వేచ్ఛగా వెళ్ళిపోతున్నా లేదా ఈ రోజే మరణం కలిగినా లేదా యుగాంతరంలో కలిగినా -న్యాయమైన మార్గాన్ని ఎంచుకున్న ధీరులు ఒక్క అడుగుకూడా ప్రక్కకి కదల్చరని అర్థం.

యిన్ని లక్షణములు మా గురువుగారిలో సంపూర్ణంగా ఉన్నాయనేది సత్యం.

గురువుగారి గురుపరంపరలో దృక్సిద్ధ అయనాంశ లోకాని జ్యోతిశ్శాస్త్ర విషయంలోకాని, వాస్తు-ప్రశ్న-ముహూర్త-ధర్మశాస్త్ర-ఇతిహాస-పురాణాలలో కాని ఎవరైనా శాస్త్రపరంగా పొరపాటు మాట్లాడితే అక్షర వీక్షణతో ముందడుగు వేయటమే వీరి ధైర్యం, ఏ పండితునికైనా-ఏ మతగురువైనా సరే! యింతటి ధైర్యవంతునికి జోహార్లు అర్పించక తప్పదు.

యింకా ఎన్నెన్నో విషయాలు వారి శిష్యరికంలో నేర్చుకున్నా- ఎంతచెప్పిన తనివి తీరదు మనసు ఆగదు అంతటి ధైర్యం రాదు.

మధురానికే మారుపేరు **"వకారపంచకం"**
వస్త్రేణ వపుషా వాచా విద్యాయ వినయేన చ
వకారైః పంచభిర్యుక్తః నరో భవతి పూజితః ॥
వస్త్రం-ఖాదీయే, **వపుః**(శరీరం)-నవ మన్మధుడు
వాచా- ఎవ్వరిని నొప్పించని మాట
విద్య-అపారం-శాస్త్రానికే వన్నెతెచ్చే విద్య.
వినయం-వినయానికి వివరణయిచ్చే వ్యక్తి.

శాస్త్రేషు వినయః అన్నట్లుగా శాస్త్రమునందు వినయముగా ఉండాలనే ఈ వాక్యము "గురువు గారికే " చెల్లుబాటు అనడంలో సందేహం లేదు.

యే కారణం వినాపి పరహిత కరణాయహన్తజీవంతి తే ఏవ సుజానాః లోకే" అన్నట్లుగా పరులకు ఉపకారం చేయాలంటే శాస్త్రిగారి తరువాతే ఎవరైనా! ఎందుకంటే ఎవరైనా కష్టంలో ఉన్నారంటే పుస్తకం తీసి ఏ జపంచేయాలో, ఏ దేవతని ఆరాధిస్తే, ఏ అభి షేకం చేయిస్తే ఆ కష్టం తొలగుతుందో ఆలస్యం చేయ కుండా వెనువెంటనే చెప్పి ఉపకార పరంపర కలిగి ఉండడం వీరి సహజత్వం. ఏ కారణం లేకుండా(ధన, ప్రతి ఫలాపేక్ష) లేకుండా పరులకి హితం చేయాలని జీవిస్తారో వారే లోకము నందు సుజనులు అని దీని అర్థం.

ఇంక చివరగా పైమాటలన్నిటికి తీసికట్టు ఈమాట.

"త్రిస్కంధజ్ఞస్య మునిరివవాణీ సత్యావాక్ భవతి" అనగా త్రిస్కంధములు (సిద్ధాంత-హోర-సంహిత) సంపూర్ణముగా తెలిసిన వాని వాక్కు ముని వాక్యమువలె సత్యమైనదై అగును. అని అర్థము.

త్రిస్కంధాలను అపోశన పట్టి కలియుగ పరాశర అవతారరూపులైన మధురమనీషి మా ఎదుట లేక పోయినా మనస్సులో తలిస్తే అక్షరబాటను అందించే గురువుగారికి సదా సర్వదా కృతజ్ఞతాంజలి అర్పిస్తూ..



తిరుమల తిరుపతి దేవస్థానం వారి ఇచ్చిన శాస్త్రవిద్వన్మణి బిరుదు

మధురవారి మధురస్మృతులు

శ్రీ జె.వి.చలపతి9396266818

ఆచార్య దేవోభవ

జ్యోతిషోద్యానవనంలో విరబూసి తన పాండిత్య పాటవము, వాగ్వైభవమనెడి సువాసనలతో తుమ్మెదల వలె జ్యోతిషశాస్త్రాభిమానులను తనవైపునకు ఆకర్షించి ఒక వెలుగు వెలిగిన శాస్త్రజ్ఞుడు, ధర్మజ్ఞుడు శ్రీమధుర వారు. వారి పలుకులు మధురముగా ఉంటాయి. శాస్త్రవాదనా విషయములో యితర పండితులను పూర్వ పక్షముచేయుటలో కఠినముగా ఉంటాయి. సంస్కృత భాషలో పరిచయము కొద్దిగా వున్నవారికైనా, లేనివారికైనా చక్కగా అర్థమగు నట్లు సాగిపోయే సెలయేటివంటి వుపన్యాసములు వారి సంస్కృతభాషా పరిపుష్టికి నిదర్శనము. శాస్త్రాధ్యాయనం చేయుటకు సంస్కృతభాషాజ్ఞానమత్యంతావశ్యకము కదా!

జీవనోపాధికి భవిష్యత్తులో ప్రయోజనకారి కాగల విద్యను గుర్తించిన వీరి గురువర్యులు జ్యోతిషవిద్య యందు ప్రవీణులను చేయుటకు వీరి బాల్యమునందు బీజమును వేసినట్లుగా చెప్పుచుండెడివారు. శాస్త్రాధ్య యనము చక్కగా చేసిన శాస్త్రిగారు ముందు తరాల వారికి దిక్సూచియైనారు. ఖగోళ గణిత శాస్త్రమునందు విశేషముగా కృషి చేసినారు. కాని వీరి గణితమును స్వాగతించుటకు తగిన గణితజ్ఞానము కొరవడిన సమ కాలీన శాస్త్రజ్ఞులు వీరి విధానమును ఖండించుటకు చాలనివారైరి. వీరు ఎంతటి విద్యావేత్తలైనా నిత్య నూత నముగా క్రొత్త విద్యార్థి వలె శాస్త్రాధ్యయనము చేయు చునేయుండేవారు.

"జ్యోతిష విజ్ఞాన కేంద్ర" స్థాపకులు, "జ్యోతిష విజ్ఞాన పత్రిక" సంపాదకులు, "విశ్వవిజ్ఞాన ప్రతిష్ఠానమ్ వ్యవస్థాపకులు. "మహామహోపాధ్యాయ", "వాచస్పతి" "జ్యోతిష విజ్ఞాన భాస్కర", రాష్ట్రపతి అవార్డు గ్రహీత, బహుభాషావేత్త, బహుగ్రంథకర్త, జ్యోతిష పరిశోధకుడు, పరిశీలకుడు. మహాజ్ఞాని, నిరాడంబరి, అందరిని అభిమానించేవాడు, జ్యోతిష విద్యార్థులను ఆదరించు వారు అయిన బ్రహ్మశ్రీ మధుర కృష్ణమూర్తిశాస్త్రిగారు 06.04.2016వ తేదీ నాడు శివసాయుజ్యము నొందిన విషయము అదే రోజున ప్రసార మాధ్యమము ద్వారా తెలిసినది. మన జ్యోతిషలోకము ఒక మహాపండితుని పోగొట్టుకున్నది. కాని వారి పరిశోధనలు, రచనల ద్వారా మనతోనే, మనమధ్యనే, మనమేధస్సులో సదా సంచరించుచునే యుంటారనుటలో అతిశయోక్తి లేదు.

వారి దగ్గరలేని జ్యోతిషగ్రంథము లేదనే చెప్పవచ్చు. వారి వద్ద ముద్రణాగ్రంథములేగాక వ్రాతప్రతులుగూడా అనేకము కలవు. అవి వారి స్వదస్తూరితో వ్రాసుకున్నవి సంస్కృత, తెలుగు, హింది, ఆంగ్లభాషలలో గల అనేక జ్యోతిష గ్రంథములు వారి గ్రంథాలయములో కొలువై యున్నవి. పరాశర, జైమిని పద్ధతులను క్షుణ్ణముగా అధ్యయనము చేసినారు. వీటికి సంబంధించిన అనేక రహస్యములను జ్యోతిషవిజ్ఞాన పత్రికద్వారానే గాక ఇటీవలకాలంలో సప్తర్షి అస్ట్రాలజీ మాగజైన్ ద్వారా వ్యాసరూపములలో దేశీయ, అంతర్జాతీయ జ్యోతిష లోకమునకు వుపయుక్తమగునట్లుగా ప్రకటించినారు.

వీరు ప్రకటించిన గ్రంథములలో వాస్తు, జాతక, ముహూర్త, ప్రశ్న, స్వప్న-శాస్త్రములు ప్రధానమైనవి కాగా, బృహత్పారశర హోరాశాస్త్రమును బృహద్వ్యాఖ్యా నముతో 6 భాగములుగా ప్రకటింప సంకల్పించిరి. పరాశరహోరలోగల మూడు అధ్యాయములు(26, 27, 28 అధ్యాయములు) ప్రత్యేకముగా షడ్బలసాధన గ్రంథ ముగా తీసుకురావలెనని వారి యభిలాష.అది నెరవేరి నట్లు కానరాదు. ఈ బ్రహత్ప్రయత్నములో జ్యోతిష శాస్త్రాభిలాషులకు కొంత నిరాశయే మిగిలినదని చెప్పక తప్పదు. వారియొక్క ప్రతిభా పాటవములు మనకంది నంతవరకు మనము సద్వినియోగము చేసుకొనుటకు ప్రయత్నించుటయే మనము గురువుగారికిచ్చు దివ్య స్మృత్యంజలి.

ఓం తత్సత్.

మూగబోయిన మధురవాణి

గురువుగారితో నా అనుబంధం

అస్మత్‌గురుభ్యోనమః

నేను 1967లో నిడదవోలలో ఏపియస్‌ఈబిలో లైన్ మెన్‌గా పనిచేస్తున్నాను. గోదావరి పుష్కరాలు వచ్చాయి. స్నానంచేసి తర్పణాలు దానాలుచేసి వస్తుంటే ఒక పుస్తకాల షాప్ కనబడింది. అందులో జ్యోతిష విజ్ఞాన పత్రిక(1967జూలై) కనబడింది. అర్ధరూపాయి ఇచ్చి కొన్నాను. చదివితే అందులో రాజమండ్రిలో జరిగిన జ్యోతిష సభల గురించి పుష్కరాలగురించి వ్రాయబడింది ఇంట్రష్ట్ కలిగింది. అప్పటినుండి నాకు శాస్త్రిగారితో మైత్రి బలపడింది. 1968లో ఒకసారి శాస్త్రిగారు నా జాతకం చూసి నువ్వు పెద్ద ఇంజనీరు అవుతావు అన్నారు. చూస్తుండగానే 1969లో పార్ట్‌టైమ్ బి.ఈలో సీటు వచ్చింది. వచ్చి దండం పెట్టాను. చాలాసంతోషం 1976లో ఆఫీసరు అవుతావన్నారు. నేను చివరలో సూపరెండెంట్ ఇంజనీరుగా రిటైర్ అయ్యాను. శాస్త్రిగారి పాండిత్యానికి ఇది ఒక నిదర్శనం. ఇది నా స్వగతం.

1967లో జరిగిన రాజమండ్రి సభల గురించి శ్రీ శాస్త్రిగారిని అడిగాను. దానికి పీఠాధిపతులు కూడా వచ్చారు. వాగ్వివాదాలు విన్న తరువాత పీఠాధిపతులు (కంచివారు) కాలాతీతం అయింది "**ఏతావాత్పర్యంతం యుదుక్తం తత్సత్యం అగ్రే పశ్యామః**" అని వెళ్ళి పోయారు. మరి పిడవర్తివారికి సమ్మతి పత్రం ఎలా ఇచ్చారో మనకు తెలియదన్నారు.

కొద్దికాలం తరువాత నేను శాస్త్రిగారిని కలసి మీరు వ్రాసిన పుస్తకాలు శాస్త్రవిరుద్ధంగా ఉన్నాయి. పైగా అన్ని శాస్త్ర సమ్మతంగా ప్రాచీన గ్రంథాలనుండి గ్రహించ బడినవి అని వ్రాసారు. వ్యవహారంలో వేరే విధముగా ఉన్నాయి. ఉదా. తూర్పు గదులు వెలపల, లోపల ఎత్తు పల్లం అన్ని పడమటవాటికంటే తక్కువ ఉండాలి. అలా ఎన్నో ప్రశ్నలు వేసాను. అన్నిటికి ఆయన సమాధానం చెప్పి అవి శాస్త్రసమ్మతం కాదని చెప్పారు. ఆయన దగ్గర ప్రాచీన పుస్తకాలు ఎన్నో ఉన్నాయి. అదికాక ఆయన ప్రపంచంలో ఏదయినా శాస్త్రానికి సంబంధించిన పుస్తకం ప్రచురణ జరిగితే తప్పక చదివేవారు. ఎప్పుడు చదువుతూ ఉత్తరాలు వ్రాస్తు కనపడేవారు. ఎందుకండి ఆలా అంటే జిజ్ఞాస అనేవారు. ఒకసారి పంజాబ్‌లో జరిగిన శాస్త్రీయ పంచాంగ మీమాంస అనే దానికి ఆంధ్రదేశమునుండి గురువుగారు వెళ్ళారు. అందులో అందరు గురువుగారిని ఆకాశానికి ఎత్తేశారు. అయనాంశములను కనుగొనుటకు గురువుగారు ఎంచు కున్న పద్ధతి 100% సరియైనదన్నారు. మీ ప్రకారం చేస్తే సంక్రాంతి జనవరి 12న వస్తుంది. జనంలో సంక్షోభం వస్తుంది. కాబట్టి మేము పాత పద్ధతినే అనుసరిస్తాం అన్నారుట ఇది కలియుగం. ఇదొక నిదర్శనంగా చెప్పవచ్చును.

గురువుగారు హాలెండ్ వెళ్ళారు. అక్కడ ఉన్నవారు (పాశ్యాత్యులు) ఒక చర్చి చూపెట్టి వర్ణించమన్నారుట. గురువుగారు దాన్ని చూసి దాని నిర్మాణ పద్ధతి ఆశ్చర్య పోయేటట్టుగా వర్ణించారుట. మీకు ఎలా తెలుసు అని అడిగారట. అప్పుడు నిర్మాణశైలి మార్కండేయ పురాణం లో ఉందని, పుస్తకం ఫాక్స్ తెప్పించి అందరకు చూపెట్టేరుట.

శ్రీమాన్ కుమాండూరి శ్రీరంగ వరదాచార్యులు విద్యుత్‌ఖాఖలో వివిధ హోదాలలో పనిచేసి సూపరిండంట్ ఇంజనీరుగా పదవీవిరమణ చేసారు. మధురవారి సిద్ధాంతాన్ని సంపూర్ణంగా విశ్వసించి ప్రచారం చేసిన ఏకలవ్య శిష్యులు. జ్యోతిష వాస్తు, ధర్మశాస్త్రములలో సాధికారత కలగినవారు.

వారు గురువుగారిని సంచార గ్రంథాలయం (మూవింగ్ లైబ్రెరి) అన్నారుట. ఇది గురువుగారి పాండిత్యానికి ఒక నిదర్శనం. విదేశాలలో మనిషికి స్నేహితుడు చదువే. విద్వాన్ సర్వత్ర పూజ్యతే అనేవాటికి నిదర్శనములు.

ఒకసారి గురువుగారరికి త్రివేంద్రం నుండి ఒక ఫోన్‌కాల్ వచ్చింది. ఆయనెవరో ప్రొఫసర్ మాట్లాడారు. ఆ ఫోన్ చర్చ ఒకటిన్నర గంట పట్టింది. అదేమిటంటే యూనివర్సిటీ పాఠం చెబుతున్న ఒక ప్రొఫసర్‌గారికి సందేహం వచ్చింది. తెలిసినవారిని అడిగారు. ఎవరు చెప్పలేదు అందులో ఒకాయన ఇది రాజమండ్రిలో మధుర కృష్ణమూర్తిశాస్త్రిగారిని అడిగితే తెలుస్తుంది అన్నారుట. ఆ సందేహం గురువుగారు తీర్చారు.దేశంలో ఎంతోమంది మహానుభావులున్నారు. అయినా ఇది కృష్ణమూర్తిశాస్త్రిగారి పాండిత్యానికి నిదర్శనం.

ఎన్నో విశ్వవిద్యాలయాలు పీఠాలు, గురువుగారిని సన్మానించి ధన్యులైనారు. మహామహోపాధ్యాయ, కవితాబ్దకేసరి(వరంగల్) శ్రీనల్లాన్ చక్రవర్తుల రఘునాథచార్యులుగారు, మహాపండితులు కోయిల్ కందాడై రామానుజాచార్యస్వామివారు(ధర్మసందేహాలు) గురువుగారిని సన్మానించిన వారిలో ఉన్నారు. ఇదికాక ఉత్తర ప్రదేశ్ గవర్నరు పెండెకంటి వెంకటసుబ్బయ్య గారు ఆంధ్రప్రదేశ్‌లోని పండితులందరి సభాముఖము న గురువుగారికి కనకాభిషేకం చేసారు. **15వ శతాబ్ది లో కవిసార్వభౌముడు శ్రీనాధునికి కనకాభిషేకం జరిగిన తరువాత భారతదేశంలో ఎవ్వరికి కనకాభి షేకం చేసినట్లు లేదు.** ఆ అదృష్టం మా గురువుగారికి పట్టడం ముదావహం. భారతదేశ రాష్ట్రపతి శ్రీఅబ్దుల్ కలామ్‌గారు గురువు గారిని మహాపండితులని సన్మానించి భారతదేశపు గౌరవాన్ని ఇనుమడింప చేసారు.

ఆయన వ్రాసిన వాస్తుశాస్త్ర పుస్తకాలు లోకానికి ఎంతో ఉపకారం చేసాయి. ఆ తరువాత కుహనా పండితులు ఎన్నో పుస్తకాలు వ్రాసారు. రామాయణకాలంలో వాస్తుపండితులు గురించి రామ చంద్రమూర్తి (ఆయోధ్య కాండ)భరతుడు అడుగుతాడు. వాస్తుశాస్త్రం ఆనాటిది. అలాంటిదానిని బూజుదులిపి లోకానికి అందించారు గురువుగారు ఆ పుస్తకాలకు చలనం ఉండదు. రామా యణంలో వాల్మీకికి బ్రహ్మగారు వరం ఇచ్చారు. నువ్వు వ్రాసేదాంట్లో అతిశయోక్తికాని అబద్ధంకాని ఉండదని సూర్యచంద్రులు ఉన్నంతకాలం లోకంలో రామాయణ ముంటుందని, అలాగే మా గురువుగారి పుస్తకాలు ఆచంద్రార్కం ఉ ంటాయి. గురువుగారు వ్రాసిన 'పరా శరహెూర' జ్యోతిషానికి తలమానికం. దానిని వ్రాయ డానికి చాలా సంవత్సరాలు పట్టిందట. ఎన్నో వ్యాఖ్యా నాలు చదివారట. వాస్తుశాస్త్ర వివేకం ఒకటవ భాగంలో గోదావరి పొడవును నిర్ణయించడంలో గురువుగారు రీసెర్చిచేసి(బ్రిటీష్‌వారు ఇచ్చిన కొలతలు మనశాస్త్రంలో కొలతలను సమన్వయం చేసి)అందరిని అబ్బుర పరిచారు. ఆయన గురించి నాకు తోచినంత వ్రాసాను.

యుగాంతే చలతే మేరుః కల్పాంతే సప్తసాగరాః
సాధవః ప్రతిపన్నార్థాః నచలంతకదాన.

గురువుగారి దగ్గర ముహూర్తం(యజ్ఞానికి) పెట్టించు కోమని నేమాని సుబ్బారావుగారికి గాయత్రీదేవి స్వయం గా చెప్పింది. లోకంలో ఎందరో పండితులుంటే ఆయన పేరు చెప్పిందంటే ఆయన మహాపండితులు, కారణ జన్ములు. ఆయన గృహిణి, పిల్లలు, ఆయనపేరు చెప్పు కుని బ్రతికే నాలాంటివారు ఎంతో ధన్యులు.

అలాంటి కృష్ణమూర్తిశాస్త్రిగారి పంచాంగాన్ని గురించి కామెంట్లు చేసే పండితులను ఏమనాలి. పీఠాధిపతులు ప్రభుత్వం ఆయన పంచాంగాన్ని క్షుణ్ణంగా పరిశీలించి ఆయన కృషికి తగిన న్యాయం చేకూరుస్తారని ఆశిస్తు న్నాను,(పండితులలో శాస్త్రిగారి మీద అసూయ పెంచు కోరని ఆశిస్తాను). శాస్త్రిగారు పరమపదించారనే మాట ఆశనిపాతం లా తగిలింది. కొద్దిరోజులుగా ఆరోగ్యం బాగోవడం లేదని వింటున్నాను. ఇంత తొందరగా వెళ్ళిపోతారని అనుకోలేదు.

రాజమండ్రీ నిరాధారాః నిరాలంబ సరస్వతి
పండితాః ఖండితాః సర్వే- కృష్ణశాస్త్రి దివంగతే.

మధురవారి జాతకం-నాడీ జ్యోతిష విశ్లేషణ


డా.కోటేకల్ గురు రాజేష్

ప్రపంచ వ్యాప్తంగా జ్యోతిశ్శాస్త్రాన్ని అధ్యయనం చేస్తున్నవారిలో శ్రీ మధుర కృష్ణమూర్తిశాస్త్రిగారి గురించి తెలియని వారుండరంటే అతిశయోక్తి కాదు. ఇక తెలుగు ప్రాంతాలలో జ్యోతిష విద్వాంసులు ఎందరో వీరిని తమకు ఆదర్శంగాను, గురుతుల్యులుగాను భావిస్తారు. అటువంటి శాస్త్రిగారు ఏప్రియల్ 6, 2016న పరమ పదాన్ని చేరుకోవడం జ్యోతిశ్శాస్త్రాభిమానులందరికి తీరని ఆఘాతం. శాస్త్రిగారు సాంప్రదాయబద్ధంగా జ్యోతిశ్శాస్త్రాన్ని త్రిస్కంథాలలోసహా కూలంకషంగా అధ్యయనంచేసిన వెనుకటి తరాల సిద్ధాంతులు జ్యోతిష పండితులలో చివరితరం వారు. ఈ వ్యాసంలో వారి జాతకాన్ని నాడీ పద్ధతిలో విశ్లేషిస్తూ వారికి సవినయంగా నా నివాళిని సమర్పిస్తున్నాను. పాఠకులు మోహన్ పబ్లికేషన్స్ రాజమండ్రివారు అచ్చువేసిన నా గ్రంథం, "స్వతంత్ర్య విప్లవయోధుల నాడీ జ్యోతిష విశ్లేషణలోని మొదటి అధ్యాయములో ఇచ్చిన నాడీ సూత్రాలను ఈ వ్యాసంలో విశ్లేషణకు అన్వయించుకోగలరని మనవి.

శ్రీశాస్త్రిగారు 28 ఫిబ్రవరి 1928న సూర్యోదయాత్ పూర్వం 4గంటల 41నిమిషాలకు పశ్చిమ గోదావరి జిల్లా తణుకు సమీపంలోని ముక్కామల గ్రామంలో జన్మించారు. వీరి తండ్రి శ్రీవెంకయ్య, తల్లి శ్రీమతి శచీదేవమ్మగారలు.

వీరి జాతక చక్రాన్ని పరిశీలిస్తే జీవకారకుడైన

గురు 14.33		చంద్ర 13.02 రాహు 21.55	
రవి 15.17 బుధ8.22			
కుజ 6.56 శుక్ర 13.28 లగ్న 15.00			
	కేతు 21.55 శని 25.31		



రాశిచక్రం

గురువు స్వక్షేత్రమైన మీనరాశిలో ఉండి 12వ ఇంట రవి మరియు వక్రీ బుధులను, 11వ ఇంట ఉచ్చకుజ మరియు శుక్రులను కలిసి ఉన్నాడు. ఇక్కడ కుజశనులకు రాశిపరివర్తన ఏర్పడిన విషయాన్ని గమనించాలి. తన సంచారములో ముందుగా గురువు వృషభరాశిలోనున్న ఉచ్చచంద్రుని మరియు రాహువును కలుస్తాడు. ఈ విధంగా గురువుకు 12వ యింట రవిబుధులు, 11వ ఇంట ఉచ్చకుజుడు మరియు 11వ ఇంట శని,బుధులు యోగం ఏర్పడడం దీర్ఘాయువును సూచిస్తుంది. రాబోయే నా నాడీ గ్రంథం "**ఆయుర్దాయం మరియు మృత్యువు**"లో వివరించిన సూత్రాల ఆధారంగా చేసిన ఆయుర్దాయ గణితాన్ని ఈ వ్యాసం చివరలో చూడవచ్చు.

డా. కొటేకల్ గురురాజేష్ భూగర్భశాస్త్రంలో డాక్టరేట్ చేసి భువనేశ్వర్‌లో ఓ.యన్.జి.సిలో ఇంజినీరుగా పనిచేస్తున్నారు. నాడీ జ్యోతిషంలో 18సం.రాల అనుభవం పొంది తత్సంబంధమైన గ్రంథాలను రచిస్తున్నారు. జ్యోతిషంతో పాటు సాహిత్యం, పెయింటింగ్‌లలో విశేషమైన ప్రావీణ్యత కలిగి ఉన్నారు. CELL: 94320 20137

విద్యాకారకుడైన బుధుడు రవితో కలసి 2వ ఇంట గురువును, 12వ ఇంట శుక్ర-కుజ/శనులను కలిగి ఉన్నాడు. బుధుడు వక్రించినందువల్ల మకరరాశికి మారి అక్కడ శుక్ర, కుజ/శనులతో కలుస్తాడు. ఈ విధంగా బుధుడు గురు, శుక్రుల మధ్యస్థితి కలసి ఉండడం సాంప్రదాయ శాస్త్రాలలో గొప్ప పాండిత్యాన్ని, మేధా శక్తిని ఇస్తుంది. దీనికితోడు బుధుడు రవితో కలసి ఉండడం జ్యోతిశ్శాస్త్రములో గొప్పజ్ఞానాన్ని ప్రసాదిస్తుంది. అయితే బుధుడు, తన నీచరాశిలోకి ప్రవేశించబోతూ రాహుకేతువుల మధ్యనున్న కుంభరాశిలో ఉన్నాడు. దీనికితోడు బుధునిపై కుజుని ప్రభావం బలంగాఉంది. బుధుని యొక్క ఈ స్థితి విద్యార్జనలో ఆటంకాలను, విద్యాభ్యాసం అగిపోవడాన్ని సూచిస్తుంది. నిజానికి శాస్త్రి గారు పాఠశాల విద్యను 8వ తరగతితో ఆపివేసారు. అయినప్పటికి బుధునిపై బలమైన గురు,శుక్ర,రవుల ప్రభావం కారణంగా శాస్త్రిగారు జ్యోతిశ్శాస్త్రంలోను, దానికి సంబంధించిన ఇతర శాస్త్రములలోను అప్రతిహ ప్రతిభావ్యుత్పత్తులను సంపాదించగలిగారు. జాతకంలో బుధునికి 10,11 స్థానాలలో కేతువున్న విషయం గమ నించాలి. కేతువు జైమిని జ్యోతిష పద్ధతికి కారక గ్రహమని కొందరు సాంప్రదాయజ్ఞుల విశ్వాసం. ఈ కారణ ముగా శాస్త్రిగారు జైమిని పద్ధతిని విస్తృతంగా అధ్యయ నం చేయడం జరిగి ఉండవచ్చును.

కర్మకారకుడైన శని వృశ్చికరాశిలో కేతువుతో కలసి ఉచ్ఛ చంద్ర మరియు రాహువుల వీక్షణను పొందు తున్నాడు. కుజునితో రాశీపరివర్తన కారణంగా శని మకరరాశికి అక్కడ శుక్ర, బుధులుతో కలుస్తాడు. మకరరాశినుండి శని 2వ ఇంట రవి-బుధులు 3వ ఇంట గురువు ఉంటారు. శని కేతువుతో కలసి ఉండి చంద్రునిచేత చూడబడడం ఆచారయుక్తమైన, ఆధ్యాత్మ కరమైన వ్యక్తిత్వాన్ని, జీవనాన్ని సూచిస్తుంది. శని మకర రాశిలో శుక్ర బుధులతో కలవడం ఈ జాతకులు సంస్థ లు స్థాపించడాన్ని తెలుపుతుంది. శనికి 2వ ఇంట రవి,బుధులు, 3వ ఇంట గురువు ఉండడం, జ్యోతిషం మరియు తత్సంబంధిత ఇతర శాస్త్రాలు గురించి పని చేయడాన్ని సూచిస్తుంది. శనికి బుధ-కేతువులతో ఏర్ప డుతున్న సంబంధం కారణంగా జాతకులు తమ రంగంలో గొప్ప రచయిత కావడం సూచించబడుతోంది. శనిపై గల ప్రబల కుజప్రభావం వాస్తుశాస్త్రములో మంచి ప్రావీణ్యాన్ని కలిగిస్తుంది. శనికి ఉచ్చగ్రహాలతో సంబంధాలు కలుగుతున్నందున ఈ జాతకులు తమ జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహిస్తారు. శనికి 2వ ఇంట రవి, 3వ ఇంట గురువు ఉన్నందువల్ల జాతకులు ప్రభుత్వం ద్వారా సన్మాన సత్కారాలను పొందుతారు. శనిపై గల గురుశుక్ర ప్రభావాల, ముఖ్యంగా గురువుకు 11వ ఇంట ఉన్న కుజుని కారణంగా, వీరు ఎందరికో గురుస్థానములో ఉంటారు. శనికి 7వ ఇంట చంద్రుడుండడం, గురువు తన సంచారంలో ముందుగా చంద్రుని కలుసుకోవడం, ఈ జాతకులు తమ జీవితంలో విస్తృతంగా ప్రయాణించ డాన్ని సూచిస్తున్నాయి. వీటికి తోడు శని కేతువులు కలయిక విదేశీ ప్రయాణాలను కలిగిస్తుంది.

శాస్త్రిగారు 8వ తరగతి వరకు పాఠశాలలో సాధరణ విద్యాభ్యాసం కొనసాగిస్తూనే శ్రీపీసుపాటి విశ్వే శ్వరశాస్త్రిగారివద్ద సంస్కృత పంచకావ్యాలు మరియు వ్యాకరణాన్ని అభ్యసించారు. 1944 మరియు 1948 మధ్యకాలంలో తమ గురువుగారైన శ్రీవాజపేయాజుల వెంకట సుబ్రహ్మణ్య సోమయాజిగారి దగ్గర సంస్కృత సాహిత్యం, ఋగ్వేదస్మార్తం, జ్యోతిశ్శాస్త్రంలోని హెూర, సంహితా స్కంధాలు, ముహూర్తం, ప్రశ్న మరియు వాస్తు వులను అధ్యయనం చేసారు. ఈ సమయంలో గోచార గురువు కర్కాటక వృశ్చికరాశుల మధ్య సంచరిస్తుండగా గోచారశని వృషభ సింహరాశుల మధ్య సంచరించారు. 1944లో గోచార శని వృషభంలో జన్మశనికి 7వఇంట సంచరిస్తుండగా గోచార గురువు కర్కాటక రాశిలో జన్మ శని-బుధ-శుక్రులకు 7వ ఇంట సంచరిస్తున్నాడు.

1954నుండి 1962వరకు గల కాలం శాస్త్రిగారి జీవితంలో ఎంతో ముఖ్యమైన సమయంగా చెప్పవచ్చును.

జ్యోతిశ్శాస్త్రములోని సిద్ధాంతభాగాన్ని కూలంకషంగా అధ్యయనం చేసే కోరికతో వారు శ్రీశ్రీపాద వేంకటరమణ దైవజ్ఞులను ఆశ్రయించారు. తమ అధ్యయనంలో భాగంగా గురువుగారితో కలసి దేశములోని వివిధ ప్రాంతాలలోని ప్రాచ్య హస్తలిఖిత పుస్తక భాండాగారాల్ని సందర్శించారు. ఇదే క్రమంలో వీరు 1956నుండి 1960వరకు కాశీలో నివశించడం జరిగింది. అక్కడ ఎందరో విద్వాంసులైన పండితులతో జ్యోతిశ్శాస్త్రానికి చెందిన వివిధ అంశాలపై చర్చించడం జరిగింది. తత్ఫలితంగా అయనాంశపై లోతైన పరిశోధన చేయాలని వీరు నిర్ణయించుకున్నారు. 1954 సం.ర ప్రారంభంలో గోచారగురువు వృషభంలో జన్మశనికి 7వ ఇంట సంచరిస్తున్నాడు. శని గోచారంలో జలతత్త్వరాశి అయిన వృశ్చికంలో జన్మ శని-కేతువులపైన సంచరిస్తూ జన్మ చంద్ర-రాహువుల వీక్షణను పొందుతున్న కాలంలో వీరు 1956నుండి కాశీ క్షేత్రంలో నివసించడం సంభ వించింది. 1962 కల్లా గోచార గురుశనులిద్దరు మకర రాశిలో కలుసుకుని, వీరి జీవితంలో ఒక ముఖ్యమైన అంకం ముగిసి మరొక కొత్త అంకం ప్రారంభం కావడాన్ని సూచిస్తున్నారు.

నాటి శాస్త్రిగారి అధ్యయన పద్ధతిని ఇక్కడ కొంచెం వివరించాలి. ఆ కాలంలో శాస్త్రగ్రంథాలు చాలావరకు హస్త లిఖిత ప్రతులుగా గ్రంథాలయాలలోనే ఉండేవి. అవి పుస్తకాలుగా కొన్ని ప్రచురించబడినా అంత సులభంగా దొరికేవికావు. శాస్త్రిగారు ఎంతో దూరప్రాంతాలకు ప్రయాణం చేసి ఎన్నో వ్యవ ప్రయాసలకు లోనై తమ స్వంత దస్తూరితో ఎన్నో గ్రంథాలను తప్పొప్పుల పట్టికలతో సహా నకళ్ళు వ్రాసుకున్నారు. ఇప్పటికీ ఆ గ్రంథాలు వారి గ్రంథాల యంలో ఉన్నాయి. శాస్త్రా ధ్యయనం పట్ల వీరికి గల భక్తి, అంకితభావం అటువంటివి.

తాము అధ్యయనం చేసిన వేలాది శాస్త్రగ్రంథాలు సారాన్ని శాస్త్రిగారు తమ పుస్తకాల రూపంలో మనకు అందించారు. 1951లో 'జాతకాలంకారాన్ని' అనువ దించి, 'గృహవాస్తు దీపిక' అనే గ్రంథాన్ని వ్రాసారు. (ఈ సమయంలో గురువు కుంభరాశిలోని జన్మ బుధు నిపై సంచరిస్తున్నాడు. 'అధిక-క్షయ మాసమీమాంస, పంచాంగ భేదములు-దృక్సిద్ధాంత ఆవశ్యకత' మరియు 'వాస్తుశాస్త్ర వివేకం' మొదటి భాగాలను 1963లో ప్రచురించారు. (గోచార గురువు తిరిగి కుంభరాశిలో జన్మ బుధునిపై సంచరిస్తుండగా గోచార శని మకరరాశిలో ఉన్నాడు.) 1966లో 'దైవజ్ఞ వల్లభం' అనే ప్రశ్నాశాస్త్ర గ్రంథాన్ని తెలుగులోని అనువదించారు (గోచారశని కుంభరాశిలో జన్మబుధునిపై సంచరిస్తు న్నాడు.) 1967లో 'భావార్థ రత్నాకరం' తెలుగులోనిక అనువదించారు(గోచారశని మీనరాశిలోని జన్మగురువు పై సంచరిస్తుండగా గోచార గురువు కర్కాటకరాశిలో జన్మ శని-బుధులకు 7వ ఇంట సంచరిస్తున్నాడు). వాస్తుశాస్త్ర వివేకాన్ని 2వ భాగాన్ని 1970లో(గోచార గురువు తులారాశిలో జన్మ శని-కేతువులకు 2వ ఇంట కలిసి సంచరిస్తున్నాడు) ప్రచురించారు. వీరిచేత రచించ బడిన ఈ 'వాస్తుశాస్త్ర వివేకం' దాదాపు 200పై చిలుకు వాస్తు గ్రంథాల సారాంశము. దీనిని వాస్తుశాస్త్ర విజ్ఞాన సర్వస్వంగా పండితులు భావిస్తారు. 1990 మరియు 1992 మధ్యకాలంలో గోచారగురువు కర్కాటక సింహ రాశులలో సంచరిస్తున్నాడు. శాస్త్రిగారు జ్యోతిశ్శాస్త్రానికి ప్రామాణిక గ్రంథంగా భావించబడుతున్న 'బృహత్పరా



Shanmukha Teli శ్రీ శ్రీనివాసరావు గారూ,
మీరు పోస్ట్ చేసిన వార్త నిజమయితే, ఈ కులపతి మరణం ఖగోళ జ్యోతిష శాస్త్ర శాస్త్రవేత్తలకు, అధ్యాపకులకు, విద్యార్థులకు, అధ్యయన శీలురకు, మొత్తం గా ఈ లోకానికే తీరని లోటు. ఈ జ్యోతిష శాస్త్ర మహా మహోపాధ్యాయుడు జైమిని జ్యోతిష్యానికి చేసిన సేవను ముందు తరాలు సదా గుర్తుంచు కుంటాయి. ప్రాతః స్మరణీయుడు ఈ కులపతి. ఆయన ఆత్మకు శాంతి మరియు శిష్యులందరికి మనో ధైర్యం కలగాలని పరమేశ్వరునికి ప్రార్థన.
Unlike · Reply · 2 · April 7 at 5:59pm

శరహోరాశాస్త్రం' గ్రంథాన్ని వివిధ పాఠాంతర భేదాలతో శాస్త్రకారుల అభిప్రాయాలను వివరిస్తు తెలుగు అనువాదాన్ని చేసి 3భాగాలను ప్రచురించారు. 1995 సం.లో 'శతయోగమంజరి'ని వ్రాసారు.(గోచార గురువు వృశ్చికరాశిలోని జన్మ శని-కేతువులపై సంచరిస్తుండగా గోచారశని కుంభరాశిలో జన్మ బుధునిపై సంచరిస్తున్నాడు. 2010లో ముహూర్త చింతామణి తెలుగు అను వాదాన్ని వ్రాసారు. (గోచార గురువు కుంభరాశిలో జన్మ బుధునిపై సంచరిస్తుండగా గోచారశని కన్యారాశిలో జన్మ గురువునకు 7వ ఇంట సంచరిస్తున్నాడు). 2013సం.లో 'బృహత్పరాశరహోరాశాస్త్రం' నాల్గవ భాగాన్ని ప్రచు రించారు. (గోచార గురువు వృషభరాశిలో జన్మ శని-కేతువులకు 7వ ఇంట సంచరిస్తున్నాడు. అయితే వీరు ముందు అనుకున్నవిధంగా పరాశరహోరలో ఇంకా 2 భాగాలు వ్రాయలేకపోవడం నిజంగా శాస్త్రాభిమానుల దురదృష్టమే. ఇదే సమయంలో వీరు తిరుపతిలోని రాష్ట్రియ సంస్కృత విద్యాపీఠం వారికోసం ఎన్నో సంస్కృత గ్రంథాలను పరిష్కరించి ఇచ్చారు. వీరి పుస్తకాలు, అను వాదాలు కానివ్వండి, స్వీయరచనలు కానీయండి, అన్ని పూర్వ శాస్త్రకారుల సాంప్రదాయాన్ని అనుసరించి వ్రాయ బడ్డాయి. వీరి ఒక గ్రంథాన్ని చదివితే అందులోని విషయానికి సంబంధమున్న ఎన్నో శాస్త్ర గ్రంథాల పరిచయం మనకు కలుగుతుంది. శాస్త్రకారులు చేసిన వివిధ ప్రతిపాదనలు, వారి అభిప్రాయభేదాలు. చివరగా శాస్త్రిగారి నిష్కర్షమైన అభిప్రాయం మనం తెలుసుకో గలుగుతాం. వీరి గ్రంథాలను అధ్యయనం చేయడ మంటే అది శాస్త్రప్రపంచ విశ్వరూపమే.

శాస్త్రిగారు 1964లో 'జ్యోతిష విజ్ఞాన కేంద్రాన్ని' స్థాపించి "జ్యోతిష విజ్ఞాన పత్రిక"ను, దృక్సిద్ధాంత పంచాంగ ప్రచురణను ప్రారంభించారు. "జ్యోతిష విజ్ఞాన పత్రిక' 2014లో తన 50 సం.రాల ఉనికిని పూర్తి చేసుకుని ఇంకా కొనసాగుతుండడం మనందరికి ముదావహం. 1964సం. ఉత్తరార్ధంలో గోచారగురువు వృషభరాశిలో జన్మశనికి 7వ ఇంట సంచరిస్తుండగా గోచార శని కుంభరాశిలో వక్రించి మకరరాశిలోని జన్మ శని-శుక్ర-బుధ యోగాన్ని ప్రభావితం చేస్తున్న సమయంలో ఈ సంఘటన జరిగి ఉండవచ్చును. పురాతన జ్యోతిష మరియు వాస్తుశాస్త్ర గ్రంథాలను విస్తృతంగా అధ్యయనం చేసి నేటి సామాజిక పరిస్థితులకు ఉపయోగపడే విధంగా వాటిని రూపొందించాలనే ఉద్దేశంతో 1989లో వీరు "విశ్వ విజ్ఞాన ప్రతిష్ఠానమ్" అను సంస్థను స్థాపించారు. ఆ సమయానికి వీరికి గురువు వృషభరాశిలో గోచారంలో సంచరిస్తూ జన్మ శనికి 7వ ఇంట ఉండగా గోచారశని ధనూరాశిలో సంచరిస్తూ జన్మకుండలిలో మకర, కుంభ, మీనరాశిలోని గ్రహాల వరుసను కలువబోతున్నాడు. ఈ సంస్థ జ్యోతిష వాస్తు శాస్త్రములకు సంబంధించిన ఎన్నో విషయాలమీద పండితుల సమావేశాలను, సదస్సులను నిర్వహించి విద్యార్థులకు ఉపయుక్తంగా ఉండేవిధంగా చిన్న చిన్న పుస్తకాలను ప్రచురించి ఉచితంగా పంచిపెట్టారు. శ్రీమహర్షి మహేశ్‌యోగిగారి ఆహ్వానం మేరకు శాస్త్రిగారు 1995లో హాలెండ్ మరియు జర్మని దేశాలలోని వారి కేంద్రాలలో వెళ్ళి వాస్తుశాస్త్రంమీద ఉపన్యాసాలను, బోధనలను నిర్వహించారు. 1995లో గోచారగురువు వృశ్చికరాశిలో జన్మ శని-కేతువుల మీద సంచరిస్తూ వృషభరాశిలోని జన్మ చంద్రుని వీక్షణను పొందుతూ శాస్త్రిగారు చేపట్టిన ఈ విదేశీయానాన్ని వివరిస్తున్నాడు.

శ్రీశాస్త్రిగారి పాండిత్యానికి, కృషికి గుర్తింపుగా ఎన్నో బిరుదులు సత్కారాలు లభించాయి. 2006సం.లో భారత ప్రభుత్వం తరపున రాష్ట్రపతి పురస్కారాన్ని నాటి రాష్ట్రపతి శ్రీ ఎ.పి.జే.అబ్దుల్ కలామ్ గారి చేతుల మీదుగా శాస్త్రిగారు స్వీకరించారు. 2006సం.లో గోచారశని కర్కాటక రాశిలో జన్మ శుక్ర-బుధ-శను లకు 7వ ఇంట సంచరిస్తుండగా గోచార గురువు తులా రాశిలో సంచరిస్తూ జన్మ శని-కేతువులను 2వ ఇంట కలిగివున్నాడు. 2006 సం. చివరినాటికి గోచార గురువు వృశ్చికరాశిలో ప్రవేశించి జన్మ శని-కేతువులను ప్రభావితం చేసాడు. శాస్త్రి

గారికి 2012సం.లో తిరుపతి రాష్ట్రీయ సంస్కృత విద్యా పీఠం వారు, వీరు 70ఏళ్ళకు పైబడి చేసిన శాస్త్ర పరిశోధనను, కృషిని గౌరవిస్తూ 'మహామహోపాధ్యాయ' బిరుదును ప్రదానం చేసారు. 25 ఫిబ్రవరి 2012నాడు శాస్త్రిగారు ఈ బిరుదును అందుకున్న సమయంలో గోచారశని తులారాశిలో వక్రించి ఉండగా గోచార గురువు మేషరాశిలో ఉన్నాడు. వక్రించిన గోచారశని మీనరాశిలోని జన్మగురువు యొక్క ప్రభావాన్ని పొందుతున్నాడు. ఈ విధంగా గోచారశని జన్మ మరియు గోచార గురువుల ప్రభావాన్ని కలిగి ఉన్నాడు.

శాస్త్రిగారు మహావిద్వాంసులే కాక బౌద్ధికమైన, మానసికమైన ఎన్నో సుగుణాలు కలిగినవారు. తాము ఎన్నో దశాబ్దాల క్రితం చదివిన శ్లోకాలు కూడా వారి స్మృతి పథంలో శాశ్వతంగా ఉండిపోయి అవసరమైనపుడు వెంటనే స్ఫురణకు వచ్చేవి. జన్మకుండలిలో బుధుడు స్థిరరాశి అయిన కుంభరాశిలో ఉండి గురు శుక్రులు మధ్య ఉండడం ఈ విషయాన్ని వివరిస్తుంది. శాస్త్రిగారు వృద్ధాప్య కారణాల వల్ల సంస్థాగతమైన కార్యక్రమాలకు దూరంగా ఉన్న జిజ్ఞాసువుల సందేహాలను తీర్చడానికి ఎపుడు అందుబాటులో ఉండేవారు. వారి సుదీర్ఘ జీవితంలో ఎన్నో వ్యయప్రయాస లకు లోనై మన పురాతన శాస్త్రాలకు చెందిన ఎన్నో ప్రామాణిక గ్రంథాలను ఎక్కడెక్కడినుండో సేకరించారు. ఈ గ్రంథాలలో జ్యోతిష సిద్ధాంత, సంహిత, హోర, ఖగోళ శాస్త్రం, ధర్మశాస్త్రం వాస్తు, పురాణాలు, నిఘంటువులు ఉన్నాయి. వీటిని సమాజ ప్రయోజనార్థం శ్రీవిరించి ట్రస్ట్ లైబ్రేరికి బహూకరించారు. జ్యోతిశ్శాస్త్రంలో తలస్పర్శి అయిన పాండిత్యం తమకు ఉన్నప్పటికి 'నాకు తెలిసింది కొంచమే' అని చెప్పే వినయశీలి శాస్త్రిగారు. తమ జీవిత సర్వస్వాన్ని జ్యోతిశ్శాస్త్ర అధ్యయన, ప్రచారాలకే వీరు వెచ్చించారు. వీరి జీవితం శాస్త్రాధ్యాయనం చేసేవారందరికి ఆదర్శప్రాయం. వీరితో రెండుమార్లు ఉత్తరాల ద్వారాను, ఒక మారు తిరుపతిలో ప్రత్యక్షంగా కలసి ఆశీర్వాదం పొందే అదృష్టం నాకు దక్కింది. వీరి ఆశీస్సులు నేను జీవితాంతం తలదాలుస్తాను.

నారాబోవు నాడీ గ్రంథంలోని సూత్రాలను అనుసరించి శాస్త్రిగారి ఆయుర్దాయ గణన.

ఆయుర్దాయానికి దోహదాలు	లభించిన ఆయువు గురువుయొక్క భచక్ర ఆవృత్తిలో
1. గురువుకు 12వ ఇంట రవి స్థితి	**1**
2. గురువుకు 12 ఇంట బుధ స్థితి	**1**
3. గురువుకు 12 ఇంట రవి,బుధయోగం	**2**
4. గురువుకు 11 ఇంట బుధుని స్థితి	**1**
5. గురువుకు 11 ఇంట ఉచ్చకుజుడు	**2**
6. గురువుకు 11 ఇంట స్వక్షేత్ర శని	**2**
7. గురువుకు 12లో బుధ,11లో శని	**2**
8. గురువుకు 11వ ఇంట శని,బుధులయోగం	**4**
9. గురువుకు 3వ ఇంట ఉచ్చచంద్రుడు	**1**
10.గురువుకు 3,12,11రాశుల్లో గ్రహాలవల్ల	**3**
మొత్తం	**19**

ఆయుర్దాయ హ్రాస కారకాలు	**అయువు హ్రాస-గురువు యొక్క భచక్ర అవృత్తులలో**
1. గురువు తన సంచారంలో ముందుగా చంద్ర,రాహువులతో కలయిక	**2**
2. గురువుకు 11 ఇంట శుక్రుడు చంద్రుడు ఉన్న భాగలలో ఉండుట	**1**
3. గురువుకు 11 ఇంట శుక్ర,బుధులస్థితి	**1**
4. రాహుకేతువులకు మధ్యరాశిలో రవిఉండి 12వ ఇంట శుక్రశనుల స్థితి	**1**
5. బుధుడు రాహుకేతువుల మధ్యనున్న రాశి లో, 12వ ఇంట కుజుని స్థితి	**1**
6. బుధుడు మకరంలో కుజునితో కలయిక	**0.5**
7. శని కుజులతో సంబంధం కలిగి 2వ ఇంట రవిని కలిగి ఉండడం	**1**
8. కుజునికి శని బుధులతో సంబంధం	**1**
9. శని-బుధుల యోగంలో శని-బుధులకు కుజునితో సంబంధం	**2**
10.చంద్రుడు రాహువుతో కలసి శనిదృష్టి పొందడం	**1**
మొత్తం	**11.5**

ప్రాప్తమైన ఆయుర్దాయం 19-11.5 7.5 అనగా గురువు యొక్క 7 1/2 భచక్ర ఆవృతులు.

పైన ఇచ్చిన పట్టిక ప్రకారం, ఇతర గ్రహాలకు గురువుకు గల సంబంధాన్ని పరిశీలించిన మీదట, ఆయుర్దాయానికి సహకరించే కారణాల వల్ల 19 గురు ఆవృత్తులు, ఆయుర్దాయానికి హాని కలిగించే 11.5 గురు ఆవృత్తులు వచ్చాయి. వెరసి చివరికి లభించిన ఆయుర్దాయం గురువు యొక్క 7 1/2 భచక్ర ఆవృత్తులుగా తేలింది. అంటే 85వ సంవత్సరంనుండి 90వ సంవత్సరంలోపు మారకం కలుగవచ్చును. ఈ సమయంలో గురువు మరియు శనుల యొక్క సంచారాన్ని బట్టి, మారకం సంభవించే కాలాన్ని నిర్ణయించాలి. గురువు విషయానికి వస్తే 12రాశులలోను వృషభ మరియు వృశ్చిక రాశులు తమకుగల రాహు-కేతు మరియు చంద్రుల సంయుక్త ప్రభావం కారణంగా ప్రబల మారకాలుగా వ్యవహరిస్తాయి. అటు తరువాత రాహు కేతువులకు మధ్యనున్న సింహ మరియు కుంభరాశులు మారకం చేయడంలో బలవంతమైనవి, ముఖ్యంగా వీటిలో గురువు వక్రించి మకరరాశిలో శుక్ర-బుధ యోగం యొక్క ప్రభావాన్ని పొందినపుడు. ఇక శని విషయానికి వస్తే చంద్ర, కుజ, రాహు కేతువుల ప్రభావం ఉన్న వృషభ వృశ్చికరాశులు అందులోను కేతువు ప్రభావం ప్రత్యక్షంగా ఉన్న వృశ్చిక రాశి మారకం కలిగించడంలో బలవంతమైనది. ఇంతకు ముందు గణితం ద్వారా మనకు లభించిన వయస్సును అనుసరించి 85వ ఏటినుండి 90వ ఏటివరకు గోచారంలో గురువు మేషరాశినుండి కన్యారాశివరకు, శని కన్యా రాశినుండి వృశ్చికరాశివరకు సంచరిస్తాడు. గురువు యొక్క గమనాన్ని అనుసరించి గురువు మారకరాశి అయిన వృషభంలో ఉన్నప్పటికి అదే సమయంలో శని కన్యారాశిలో ఉన్న కారణంగా మరణం కలుగదు. అటు తరువాత 89వ ఏట గురువు సింహరాశిలో సంచరించే సమయంలో శని తనకు ప్రబల మారకమైన వృశ్చికరాశి లో సంచరిస్తూ ఉంటాడు. అందుచేత జాతకులు తమ 89వ సం.లో గోచార శని వృశ్చికరాశిలో జన్మ కేతు, కుజ, చంద్రుల ప్రభావానికిలోనై సంచరిస్తుండగా, గోచార గురువు జన్మ రాహుకేతువులకు మధ్యనున్న సింహరాశిలో వక్రించి మకరరాశిలోని జన్మ శుక్ర-బుధు ల ప్రభావాన్ని పొందిన సమయంలో మారకాన్ని పొంద వచ్చును. ఇపుడు మరొక కారణాన్ని విచారిద్దాం. గురు వుకు 12వ ఇంట పాపగ్రహములు లేకపోవడం గురు వుకు నీచగ్రహములతో సంపర్కం కలుగపోవడం వలన తీవ్ర అనారోగ్యం కారణంగా మారకం సంభవించడం జరుగదు. అయితే గురువు తన సంచారంలో ముందుగా చంద్ర రాహువులను కలవడం గురువుకు 12వ ఇంట రవి ఉండడం వలన ఎద, శ్వాసకోస, హృదయ సంబంధమైన కారణాల వల్ల మరణం కలుగవచ్చును.

రవి చంద్ర శుక్ర			
కేతు	రాశి 06.04.2016		
			శుక్ర శుక్ర
	శుక్ర శుక్ర		

శాస్త్రిగారు ఏప్రియల్ 6, 2016న తమ భౌతిక దేహాన్ని విడిచి పెట్టారు. ఆనాటి గ్రహస్థితిని చూస్తే, గురువు సింహరాశిలో వక్రించి రాహువుతో కలవడం జరిగింది. శని వృశ్చికరాశిలో వక్రించి వక్రీ కుజునితో కలసి ఉన్నాడు. శుక్ర, చంద్ర, రవులు మీనరాశిలో జన్మ గురువుపై సంచరిస్తున్నారు. ఇది మరణాన్ని కలిగించ డంలో శీఘ్రగ్రహాలైన కుజ, రవి, శుక్ర, చంద్రుల పాత్రను స్పష్టం చేస్తోంది.

శాస్త్రిగారి జాతకంలో శని కేతువుతో కలసి ఉన్నాడు. గురువు భచక్రంలోని చివరిరాశి అయిన మీనరాశిలో ఉన్నాడు. ఇది శాస్త్రిగారి ఆత్మకు ఉన్నతలోక ప్రాప్తిని, మర్త్యలోక పునారగమన రాహిత్యాన్ని సూచిస్తుంది. శాస్త్రిగారు ఉత్తరాయణంలో పగటిపూట (తిథి కృష్ణచతుర్దశి అయినప్పటికి) తమ దేహాన్ని విడిచిపెట్టడం కూడా ఈ విషయాన్నే బలపరుస్తుంది. శ్రీమధుర కృష్ణమూర్తి శాస్త్రిగారు జ్యోతిశ్శాస్త్రంకోసం తమ జీవితాన్ని అంకితమివ్వడం ద్వారా పరమాత్ముని సేవించుకున్న కర్మయోగులు.

-((0))-

జ్యోతిష ధృవతార రాలిపోయింది.

శ్రీ కుప్పా కృష్ణమూర్తి

బ్రహ్మశ్రీ మధుర కృష్ణమూర్తిశాస్త్రిగారు అంతరించ టంతో భారతదేశంలో విశేషించి తెలుగు రాష్ట్రాలలో గల జ్యోతిషవిద్య కళావిహీనమైనపోయింది. ఇక జ్యోతిష సిద్ధాంతభాగ అధ్యయనానికి,అంతర్మథనానికి గాని, తెలుగు రాష్ట్రీయులు పొరుగు రాష్ట్రాలను ఆశ్రయించవలసిందే.

చాలామంది శ్రీశాస్త్రిగారు జ్యోతిష పండితులుగా మాత్రమే దర్శిస్తారు. నిజానికి ఆయన ఒక సర్వతోముఖ సమగ్ర విద్యానిధి. సంస్కృత-ఆంధ్ర-ఆంగ్లాలలో ఆయన చదివిన గ్రంథాల సంఖ్య అసామాన్యమైనది. ఆయన సమకూర్చుకున్న అపార గ్రంథాలయంలో ఆయన చదవని గ్రంథం లేనేలేదు. ఆయన ప్రత్యర్థులు గూడా ఆయనలోని పాండితీగరిమను తిరస్కరించలేదు.

సామాన్యంగా పండితులంతా ముద్రిత గ్రంథాలను మాత్రమే పఠిస్తారు. శ్రీమధురవారు అముద్రిత తాళపత్ర గ్రంథాలను గూడా పఠించేవారు. ధర్మశాస్త్రంలో, వాస్తు శాస్త్రంలో భూగర్భశాస్త్రంలో, బృహత్సంహితాద్యనేక సంహితా గ్రంథాలలో, పురాణా లలో, వేదాంతశాస్త్రంలో, సంస్కృతసాహిత్యంలో వారికి గల పటిమ ఆయా రంగాల ఘనులకన్నా అధికమైనదే. అయితే ఆ విషయాల్లో తమ పరిశ్రమను బయటపెట్టు కునేవారు కాదు. అయినా వారు గత అనేక దశాబ్దాలుగా నిర్వహిస్తున్న జ్యోతిష విజ్ఞాన పత్రిక వారి సర్వతోముఖ విజ్ఞావికాసానికి ఒక ప్రత్యక్ష నిదర్శనం.

అలాంటి శాస్త్రిగారు ఇవాళ్ళ మన మధ్యలో లేరనే ఆలోచనే బాధాకరంగా వుంది. కాని శాస్త్రిగారి పుణ్య బలం అపారం. దానివల్ల వారు ఉత్తమోత్తమ లోక నివాసులై మనలనందర్నీ ఆశీర్వదిస్తూ ఉంటారని ఆశిస్తూ, శ్రీ గురుభ్యోనమః

ఆత్మీయార్చన

డా.మారేపల్లి రామవీరేశ్వర శర్మ

భారతీయ జ్యోతిష సార్వభౌములు శ్రీమధుర కృష్ణమూర్తిశాస్త్రిగారు ఇటీవల పరమపదించారు. వారు లేనిలోటు ఎవ్వరిచేత పూరించబడేదికాదు. అంతటి విద్వాంసులు సహృదయులు. అందుకే వారిని అపర వరాహమిహిరుడని భారతదేశం వేనోళ్ళ కీర్తించింది. వీరు జాతక, సంహితా స్కంధాలను ఉంద్రాజవరంలోని శ్రీవాజిపేయాజుల వెంకట సుబ్రహ్మణ్య సోమయాజుల వారివద్దను, గణిత భాగాన్ని రామచంద్రపురం లోని శ్రీశ్రీపాద వేంకటరమణదైవజ్ఞగారి వద్దను అభ్యసించి గురువులకే పేరుతెచ్చిన మేటి ధీశాలి. ఇటు వాస్తు, అటు జ్యోతిషము, పంచాంగరచన, పత్రికానిర్వాహణ చేస్తూ, మావంటి అనేకమందిని, ఆయా విద్యలలో తయారు చేసి పరిపూర్ణ జీవితాన్ని గడిపిన తపశ్శాలి శ్రీకృష్ణమూర్తి శాస్త్రిగారు.

కుహానా సిద్ధాంతాలతో ప్రజలలోనికి చొచ్చుకు పోయిన వాస్తు శాస్త్ర, పంచాంగగణితాలను సరిదిద్ది, వాటిని ప్రచారం చేయుటకు “విశ్వవిజ్ఞాన ప్రతిష్ఠానము ”అనే సంస్థను స్థాపించి, శ్రీరామన్‌గారి వంటి విఖ్యాత పరిశోధకుల ద్వారా అనేక ఉపన్యాసములను చేయించిన ఘనులు శ్రీశాస్త్రిగారు.

వీరి ప్రతిభకు కనకాభిషేకము, వాస్తుకళానిధి, వాచస్పతి జ్యోతిష విజ్ఞాన భాస్కర, మహామహో పాధ్యాయ అనే సత్కార బిరుదములే నిదర్శనములు- ఇంతటి ప్రతిభాశీలురు కనుకనే రాష్ట్రపతి పురస్కార గ్రహీతలై, యావద్భారతదేశంలో కీర్తించబడ్డారు. ఇంతటి ఉత్తమగుణ సంపన్నులు నాకు గురుదేవులే కాదు నాకు దగ్గర బంధువులుకూడా-వారి ఆశీర్బలంతోనే మా మనుగడ ముడివడింది. మాగురుదేవుల పాద పద్మము లకు సహస్రాధిక వందనములు సమర్పిస్తూన్నాను.

శ్రీమధురమహోదయులు – ఆత్మీయసంస్మరణ

శ్రీపోతుకూచి సూర్యనారాయణ

కీ॥శే. మధుర కృష్ణమూర్తిశాస్త్రిగారి గురించి వ్రాయాలంటే ఆయన సముపార్జించిన బిరుదులు, సత్కారాలు ముందుగా పేర్కొని ఆయన విషయం ప్రస్తావిస్తారు ఎవరైనా. నా ఉద్దేశంలో ఆయనకున్న బిరుదులు 'జ్యోతిష విజ్ఞాన భాస్కర', 'వాచస్పతి', మహామహోపాధ్యాయ', 'రాష్ట్రపతి పురస్కారం' మొదలైనవన్ని ఆయన ప్రతిభాపాటవాలకు ఆయా వ్యక్తులు, వ్యవస్థలు గౌరవ ప్రదమైన గుర్తింపు ఉన్నా, వారందరు శాస్త్రిగారి అశేష పాండిత్యానికి, పరిశోధనా పాటవానికి, శాస్త్రం పట్ల ఆయనకున్న విశ్లేషణాత్మక విమర్శన పటిమకు ఎంత మాత్రము సరితూగరని నా వ్యక్తిగత భావన.

నాకు ఆయన నిష్ణాతులైన జ్యోతిశ్శాస్త్రం, వాస్తు శాస్త్రంలో అభినివేశమే కాని తగు ప్రవేశం లేకపోవడం వల్ల ఆయన కావ్యాన్ని, అభిమానాన్ని ఎలా చూరగొన్నారో తెలపడం కోసమే ఈ సంస్మరణ వ్యక్తిగతంగా.

విద్యార్థులకు, ఉపాధ్యాయులకు కూడా జ్ఞానం కలుగచేయాలనే సత్సంకల్పంలో ఆయన తెలుగులో వెలువరించిన 'గ్రహాలెన్ని', 'పంచాంగాలలో తేడాలెందుకు' మొదలైన వ్యాససంపుటిని నేను ఆయన అనుమతితో ఆంగ్లంలో అనువదించినప్పుడు, ఆయన వాటిని ఆమోదించి నాపై శిష్యవాత్సల్యంతో అభిమానించారు. ఆయన గురుత్వానికి యిది నిదర్శనం. మాతరం న్యాయవాది, సాహితీ విమర్శకుడు, గ్రంథావలోకన ధురీణులు శ్రీ నండూరి బంగారయ్యగారితో పాటు నేను కూడా ఆయన వెలువరించిన "**కాశీదాన కృత శాకుంతల విమర్శనాని**"కి నేను చేసిన ఆంగ్లానువాదాన్ని హర్షంతో తీసుకుని సభాముఖంగా నాకు అయిదువేల రూపాయిలు బహుమతి యిచ్చిన జ్ఞాన పిపాసి కదా ఆయన.

శ్రీపోతుకూచి సూర్యనారాయణ – ప్రముఖ లాయరు. ఏ విషయం పైనైనా సాధికారికంగా అనర్గళంగా ప్రసంగించే నేర్పు వీరి సొంతం విశ్వ విజ్ఞాన ప్రతిష్ఠానమ్ పూర్వాధ్యక్షులుగా పనిచేసారు. వీరు ఆంధ్ర ప్రదేశ్ సాహిత్య అకాడమీ పూర్వసభ్యులు

ఎప్పుడో సందర్భానుసారం, ధర్మశాస్త్రాలపైన ఒక మహనీయుడు మరాఠీపండితుడు మహామహోపాధ్యాయ **డాక్టర్ పాండురంగవామనకాణే** అనే పరిశోధకుడు, ఆయన పరిశోధనా తపశ్శాలి. "**హిస్టరి ఆఫ్ ధర్మశాస్త్ర**" అనే ఉద్గ్రంథాన్ని 7000పుటలలలో 7సంపుటాలలో ప్రకటించారని, ఆ పుస్తకం చాలా విలువైనదని చెప్పిన వెంటనే ఆయన స్పందించి హైదరాబాద్‌లో ఒక మధ్యవర్తిద్వారా రూ. 6800/–కు (దాని అసలు ఖరీదు రూ. 8500) తెప్పించి, నాకు చదవడానికి అవకాశం యిప్పించారు. ఆయన ఔదార్యం, గ్రంథాభినివేశం అటువంటిది. ఆ పుస్తకాన్ని రాజమహేంద్రవరంలో నేను తప్ప ఎవరు చదువలేదు. ఏ గ్రంథాలయంలోను ప్రతి కూడా లేదు. ఈ విషయం ఆయన సభాముఖంగా తెలియచేస్తూ, (నాకు అపూర్వమైన సద్గ్రంథం చేకూర్చడం విషయమై) ఆయన గురువర్యులు బ్రహ్మశ్రీ శ్రీపాద వేంకట రమణ దైవజ్ఞశర్మ సిద్ధాంతిగారు ఒక జ్యోతిష గ్రంథం కాశీగ్రంథాలయంలో ఉందని, దాని ప్రతిని సంపాదించమని శాస్త్రిగారిని ఆదేశించగా వారు కాశీ వెళ్ళి ఆ గ్రంథాలయంవారు ఆ ప్రతిని ఇవ్వనంటే, అక్కడే ఆరునెలలపాటు ఉండి ఆ గ్రంథానికి నకలు తయారు చేసుకొచ్చి నాకులా ఎవ్వరూ కష్టపడకూడదనే ఉద్దేశం కలిగిన విద్యాభి నివేశం ఆయనిది. జ్ఞాన సముపార్జన కోసం ఆయన పడిన శ్రమ ప్రదర్శించిన దీక్ష, దక్షత, సుముఖత అనన్య సామాన్యం. ఏ విషయం చెప్పినా, దానికి తగిన శాస్త్రాధారాన్ని ప్రామాణికతను, వెంటనే తోటివారికి నిరూపించే జ్ఞానరంజకుడు ఆయన. వారు సేకరించిన కొన్ని వేల శాస్త్రగ్రంథాలను 'విరించి ఛారిటీసు, రాజమహేంద్రరవం వారికి బహుమానంగా ఇచ్చిన మహాదాత. జ్ఞానప్రచార, వితరణకు మార్గదర్శి. చెప్పుకుంటూ పోతే శ్రీ శాస్త్రిగారి గురించి, ఒక పుస్తకం వ్రాయవలసి వస్తుంది ఈ చిన్ని వ్యాసంలో స్వంత గొడవ చెప్పుకున్నానంతే.

మధురవారి ధీషణావైభవము

డా.S.T.K.S.రంగాచార్యులు,

శ్రీగురుభ్యోనమః
మధురవంశోద్భవం దివ్యం జ్యోతిర్విజ్ఞానభాస్కరమ్
కృష్ణమూర్తీతి విఖ్యాతం వాచస్పతిం గురుం భజే॥

మధురకుల తిలకులు జ్యోతిర్విజ్ఞాన భాస్కరులు మహామహోపాధ్యాయ బ్రహ్మశ్రీ మధుర కృష్ణమూర్తి శాస్త్రి గురుచరణులు"**గురుకులక్లిష్టో మురారిః కవిః**" అని చెప్పినట్లు తమ పితృపాదులు వద్ద ప్రాథమికా ధ్యాయనాంతరము బ్రహ్మశ్రీవాజిపేయాజుల వెంకట సుబ్రహ్మణ్య సోమయాజులగారివద్ద సుదీర్ఘకాలము నధ్యయనము చేసి వారి పురుషాకారముతోనే బ్రహ్మశ్రీ శ్రీపాద వేంకటరమణదైవజ్ఞ శర్మగారి శ్రీపాదములను సేవించి వారివద్ధ సిద్ధాంతభాగమును అనితం సాధరణ ముగ అధ్యయనము చేసిన శ్రీకృష్ణమూర్తిశాస్త్రి గురు చరణులు సుప్రదసిద్ధ కాశీ పండితులగు శ్రీబాపుదేవ శాస్త్రిగారి శిష్యరికంలో ధృవనక్షత్రమువలె పండిత లోకమున చిరకాలమునుండి ఆదరింపబడిన గురుక్లిష్టులు.

నాకు 40సం.లనుండి శ్రీశాస్త్రిగారికో పరిచయ భాగ్యముకల్గినది. వారపుడపుడు నాతో మీరు శాస్త్రములు శ్రద్ధగా చదివిన పండితులు. మీరు జ్యోతిశ్శాస్త్రముకూడా చదివి అందు కృషిచేసినచో చాలా బాగుంటుందని చెప్పెడివారు. వారి ప్రరోచన వాక్యముల కారణంగా సుమారు 15సంవత్సరముల క్రితము నేను వారివద్దకు వెళ్ళి "**శిష్యస్తేహం శాధిమాం త్వాం ప్రపన్నమ్**"అని చెప్పినట్లు నాకు జ్యోతిశ్శాస్త్రపాఠము చెప్పవలసినదిగా ప్రార్థించితిని. వారు ఎంతో వాత్యల్యముతో నన్నాదరించి ప్రతిరోజు సాయంకాల సమయమున సుమారు 2గం. కాలము జ్యోతిశ్శాస్త్రమునకు సంబంధించిన బృహ జ్జాతకం, ముహూర్తచింతామణి, విద్యామాధవీయము వంటి ప్రాచీన గ్రంథములను సుమారు 5సం.లు చాలా వాత్సల్యముతో బోధించిరి. ప్రతీరోజు 2గంటల పాఠము చెప్పుటకు వారికి నాయందున్న శిష్యవాత్సల్యమునకు తార్కాణము. ముఖ్యముగా ఆ సమయము వారికి చాలా అమూల్యమయినది.అయినప్పటికి అధ్యయన-అధ్యాప ననే ఉచ్ఛ్వాస్వనిశ్వాసాలుగా భావించిన శ్రీశాస్త్రిగారు కేవలము శిష్యచిత్తాపహారులు. మరియు మా గురుచరణు లవద్ద నాకంటే పూర్వమే ఎంతోమంది జ్యోతిశ్శాస్త్రము చదివియున్నారు. అందరియందు ఒకే విధముగా శిష్య వాత్సల్యము చూపిన వీరు "బుద్ధిమాన్ శాంతశ్చామృత వాక్సౌమ్యః " అని చెప్పిన దైవజ్ఞ లక్షణముననకు ఊదా హరణ భూతులు.

వీరిలో మరో ప్రత్యేకత నిరంతరము విద్యార్థిగా బహువిధ గ్రంథపరిశీలకులు. ముఖ్యముగా స్కంథ త్రయా త్మకమగు జ్యోతిశ్శాస్త్రములో వీరు చదివిన, పరిశీలించిన గ్రంథములు అసంఖ్యాకములు. ఈ కాలములో ఇట్టి బహు గ్రంథ దృష్ట చాలాచాలా అరుదు అనునది పూర్తిసత్యము.

పరిణిత ప్రజ్ఞులు శిష్యచిత్తాపహారులు ఉత్తమగురువు లగు శ్రీశాస్త్రిగారు నాలాంటి శిష్యులకు దూరమగుట దైవనిర్ణయమే అయినప్పటికి శంకాంకలంకాపనోదనము చేయగల గురువులు దూరమగుట మా దురదృష్టమే. అయినప్పటికి వారి ఆశీస్సులు మాకు ఎప్పుడు నిరవచ్ఛి న్నముగాయుండుట మా అదృష్టమే.

డా. S.T.K.S.**రంగాచార్యులు** ఏ.వై.యస్ డిగ్రీకాలేజీ, రాజమండ్రి ప్రిన్సిపల్‌గా పదవీవిరమణ చేసారు. వీరు శ్రీశాస్త్రిగారి వద్ద జ్యోతిశ్శాస్త్రము, ముహూర్తశాస్త్రములను అధ్యయనము చేసినవారు, అనేక విషయములపై అనర్గళంగా మాట్లాడగలిగిన ఉత్తమ ప్రసంగీకులు. CELL: 94410 37925

స్మృత్యంజలి

శ్రీ బుద్ధవరపు సుబ్బారావు

బ్రహ్మశ్రీ మధుర కృష్ణమూర్తిశాస్త్రిగారు స్వర్గస్తులైనట్లు నాకు తెలిసి నా మనస్సు వికలమైపోయినది. ఇట్టి వార్త వినవలసి వస్తుందని నేను ఎప్పుడు ఊహించలేదు. 1958సం.రంలో రామచంద్రపురంలో వారి గురువుగారయిన బ్రహ్మశ్రీ శ్రీపాద వెంకటరమణ దైవజ్ఞశర్మగారి యింటి వద్ద వారి పరిచయభాగ్యము నాకు కలిగినది. అప్పటికే వారు వాస్తు శాస్త్రములో సంపూర్ణమయిన పాండిత్యము సంపాదించుకున్నారు. వారితో మాట్లాడిన కొద్దివ్యవధిలోనే వారి ఆప్యాయత, ఆదరణ, మృదుభాషణ నాకు అర్థమైనది. అప్పటినుండి మామధ్య గల స్నేహభావము వృద్ధిచెందుతూ వచ్చినది.

శ్రీశ్రీపాద వారు పూర్వీకుల కాలమునుండి అనపర్తి సమీపములో మా స్వగ్రామమయిన పాలమూరు వాస్తవ్యులు. పండితులు. సిద్ధాంతులు మా కుటుంబము వారితో వారి కుటుంబమువారితో సన్నిహిత్యము ఉండేది.వారు చాలాకాలం నుండి రామచంద్రపురంలో ఉంటున్నారు. వారునాకు చిన్నతనంనుండి పరిచయము .మహాఋషివంటివారు కాశీవెళ్ళి చాలాకాలము గొప్ప పండితుల వద్ద పంచాంగ రచనలోని నిర్దుష్టమగు పద్ధతులు తెలుసుకొని పరిపూర్ణ మయిన విశ్వాసముతో పంచాంగరచన సాగించినారు. ఆయన 1968వ సంవత్సరములో దివంగతులయిన తరువాత శ్రీశాస్త్రిగారు 1964 సం.లో తమ "జ్యోతిషవిజ్ఞాన పత్రికలో తెలిపినట్లు "బ్రహ్మశ్రీ శ్రీపాద వెంకటరమణ దైవజ్ఞశర్మగారు ఒక విద్యార్ధిగా, ఆచార్యులుగా, పరిశోధకులుగా, గ్రంథకర్తలుగా అనేక రీతుల జ్యోతిశ్శాస్త్ర సేవచేసిన మహాపురుషులు. జ్యోతిష శాస్త్ర జ్ఞలోకమునకు గొప్ప లోపకారణము."

శ్రీశాస్త్రిగారు వాస్తుశాస్త్రములోనే కాక శ్రీశ్రీపాద వారి శిష్యులుగా జ్యోతిష, ఖగోళశాస్త్రములు పంచాంగ రచనకు అవసరమగు యావత్తుగ్రంథములు పరిశీలించి పంచాంగరచన చేసినారు. "**జ్యోతిషవిజ్ఞానపత్రిక**" సంపాదకులుగా విశేషకృషిచేస్తూ, అమూల్యమైన గ్రంథములను రచించి ప్రకటించినారు. వారి సిద్ధాంతం భారత దేశములోనే కాక ఖండాంతరములోకూడా సాటిలేని కీర్తి సంపాదించినది. యిటీవలకాలములో రాజ మహేంద్రవరములో "**విశ్వవిజ్ఞాన ప్రతిష్ఠానమ్**" అను సంస్థను స్థాపించి వాస్తు, జ్యోతిష ఖగోళ, ధర్మశాస్త్ర,పరిశోధకులకు అవసరములైన గ్రంథములను సేకరించి గ్రంథాలయము నెలకొల్పినారు. శ్రీశాస్త్రిగారు ఆంధ్రదేశ పంచాంగకర్తలలో భారతరాష్ట్రపతి సన్మానగ్రహీతలగుటయేగాక, అనేకములగు అరుదైన బిరుదులతో సత్కరించబడుట మనందరి సంతోషకారణమైనది. నాకు వారితో పరిచయభాగ్యము కలిగిననాటి నుండి నామీద అపారమైన అభిమానముతో ఆత్మబంధువులవలె నా సమస్యలకు మార్గదర్శనముచేయడం నెను ఎప్పటికి మరువలేను. శ్రీశాస్త్రిగారు భాస్కరాచార్యులు, వరాహమిహిరుడు మొదలైన మహామహులతో పోల్చదగిన ప్రతిభావంతులు అయినారు. రుజువర్తన కలిగి అస్తిక మహాశయులందరి మనస్సులలోను ధృవతారవలె స్థిరముగా ఉందురని ఆశిస్తు ఉన్నాను.

శెలవు.

శ్రీ బుద్ధవరపు సుబ్బారావు –రామచంద్రపురం వాస్యవ్యులు. ప్రముఖ న్యాయవాది. శ్రీమధుర వారితోను వారి గురువులు శ్రీశ్రీపాద వేంకటరమణ దైవజ్ఞశర్మగారితోను ప్రత్యక్ష పరిచయం కలవారు.

మధురవారి మధుర స్మృతిలో...

శ్రీ వరిగొండ కాంతారావు

మహాభారత యుద్ధమునకు సంబంధించిన ఒక గాథ ప్రచారంనందున్నది.

ఒకానొక ప్రాతః కాలమున శ్రీకృష్ణుడు యమున నీటిలో సూర్యభగవానునికి అర్ఘ్యమిస్తూ సంకల్పతిథిని అమావాస్యగా చెప్పినాడు. ఆ రోజు నిజానికి అమావాస్య కాదు. శ్రీకృష్ణభగవానుడంతటివాడు తిథిని తప్పుగా చెప్పడాన్ని సహించలేకపోయిన సూర్యచంద్రులురువురు ఏకకాలంలో శ్రీకృష్ణుని ఎదుట ప్రత్యక్షమై శ్రీకృష్ణుడు చెప్పిన సంకల్పం తప్పు అని గుర్తుచేసారు. "**సూర్య చంద్రులేక కాలంలో ఒకే ప్రదేశంలో ఉండడమే కదా అమావాస్య అంటే!**" అన్నాడట శ్రీకృష్ణభగవానుడు. తమకు తెలియకుండానే అమావాస్య నేర్పరిచినందుకు నాలుక కరుచుకున్నారుట సూర్యచంద్రులు.

దుర్యోధనుడు కురుక్షేత్రయుద్ధంలో జయాన్ని పొందేనిమిత్తం శాస్త్రపారంగతుడైన సహదేవునిచే యుద్ధా రంభముహూర్తము పెట్టించుకున్నాడని, జ్యోతిశ్శాస్త్ర వేత్తగా కపటవర్తనం లేకుండా సహదేవుడు దుర్యోధ నుని విజయము నిమిత్తము అద్భుతమైన ముహూర్తాన్ని నిర్ణయించినాడని, ఆ ముహూర్తములో యుద్ధమారంభ మైతే పాండవులకు అపజయం తప్పదని గుర్తించిన శ్రీకృష్ణుడు గ్రహగతిని మార్చి, పంచాంగాన్ని సంస్క రించి సహదేవుడు నిర్ణయించిన ముహూర్త ఫలితాన్ని తారుమారు చేసినాడని ఐతిహ్యం.

ద్వాపరయుగమునందలి ద్వారకావాసుడైన శ్రీకృష్ణ భగవానునికి చెందిన ఈ ఐతిహ్యం, కలియుగంలో రాజ మహేంద్రవరం నగరవాసి అయిన మహామహోపా ధ్యాయ బ్రహ్మశ్రీ మధుర కృష్ణమూర్తిశాస్త్రిగారి అన్వయమై తీరుతుందని నా ప్రగాఢ విశ్వాసం.


కురుక్షేత్ర యుద్ధం సంగతి ఎలా ఉన్నా, శాస్త్రోక్త పూర్వ నిర్ధారిత గ్రహగమనాలకు, వర్తమాన గ్రహచార యదార్ధ స్థితిగతులకు భేదము సంభవిస్తూంటుందని, ఆ భేదాన్ని గుర్తించి, నమోదుచేసికొని, జ్యోతిశ్శాస్త్రానికి ప్రాణసమానమైన పంచాంగాన్ని సంస్కరించి పరిష్క రించు కోవాలని పైకథ మనకు చెబుతున్నది.

తమ గురువుగారైన బ్రహ్మశ్రీ శ్రీపాదవేంకటరమణ దైవజ్ఞశర్మగారు ప్రతిపాదించిన ఛాయార్క-కరణార్కాంతర సూర్యస్థానాన్ని పరిశోధించి, నిజాన్ని నిగ్గుతేల్చి-తమ గురువుగారి ప్రతిపాదన సరియైనదేనని పలువురిచే మెప్పించి, పంచాంగాన్ని సంస్కరించి, అట్లు సంస్కరించ బడిన పంచాంగాన్ని ఆచరిస్తూ వచ్చిన శ్రీశాస్త్రిగారికి, యమునానదిలో అర్ఘ్యప్రదాన సన్నివేశానికి సూర్యచంద్రు లను రప్పించి పంచాంగాన్ని సంస్కరించిన యాదవకుల భూషణుడైన శ్రీకృష్ణమూర్తికి శాస్త్రబద్ధమైన ఆలోచనా విధానంలో భేదంలేదని నాభావన.

సాయనమా, నిరయనమా అన్న ప్రశ్న పంచాంగ వేత్తలను వేధిస్తున్న సందర్భంలో మధ్యేమార్గాన్ని శాస్త్ర బద్ధంగా నిరూపించి చేపట్టిన ధీశాలి శ్రీశాస్త్రిగారు మన మధ్యలేకపోవడం మనం చేసికొన్న దురదృష్టం. వారు లేని లోటు ఎన్నటికి తీరనిది.

'**యదార్ధవాది లోకవిరోధి**' అన్న సూత్రాన్ని తు.చ తప్పకుండా ఆచరించే సమాజంతో నీకేం పనయ్యా! ఇంద్రసభలో ఆస్థానజ్యోతిష్యుడిగా నియమించుకుంటాను రా! అని చెప్పి భగవంతుడు తీసుకుని వెళ్ళిపోయాడమో తెలియదు. (తరువాతపేజీలో)

శ్రీవరిగొండ కాంతారావు –హనుమకొండ వాస్తవ్యులు.జీవితభీమాసంస్థ విశ్రాంతవికాసాధికారి,కవులు పంచాంగాన్ని నమ్మడమెలా! ఒక ఆలోచన వంటి రచనలు చేసినవారు.బహుగ్రంథ రచయిత. సెల్-94418 86824



స్వగతం

ఒక వ్యక్తి జీవితంలో ఉన్నతి సాధించాలంటే ఎంత కష్టపడాలో తెలియనిది కాదు. సాధరణ బ్రాహ్మణకుటుంబంలో జన్మించి విశేషశ్రమతో ఉన్నతిని సాధించిన శ్రీకృష్ణమూర్తిశాస్త్రిగారి అంతరంగంలోంచి పుట్టినదే ఈ వ్యాసం.

-సంపాదకుడు

1928-39 మధ్య నాకు జ్ఞాపకమున్నవి నాకు ఒడుగు (ఉపనయనం) మా అక్క వివాహం.

1933లో అక్షరాభ్యాసం చేసారు. సీతంపేటలో 1935-37మధ్యలో రామమందిర నిర్మాణం చేయించి ప్రతిశనివారం రాత్రి భజనకార్యక్రమం జరిపేవారు. మా నాన్నగార్కి బొంతా సీతారామయ్యగారు, పుల్లాభొట్ల లక్ష్మీనారాయణగారు సహాయంగా ఉండేవారు.

సీతంపేట రామాలయం అరుగుమీద శ్రీఅవధానుల అప్పావధానులుగారు, శ్రీవీరావధానులు గారు అను ఇద్దరు సోదరులు పాఠశాల పెట్టినారు. అక్కడే నేను 5వ తరగతి పూర్తి చేయడమైనది. 6-8సం.రా ల వయస్సులో శ్రీదర్భా బ్రహ్మసోమయాజు లు గారు నా చేత శబ్దమంజరిని కంఠస్థం చేయించి, రఘువంశం ఇంటివద్ద చెప్పేవారు. ఆర్యాపురంలో ట్యుటోరియల్ స్కూలులో చేర్పించారు. చేబియ్యం సోమ యాజులుగారు దానిని ఏర్పాటు చేసారు. 6, 7తరగతు లు అక్కడే చదివితిని. 7వ తరగతిలో ఉత్తీర్ణుడయినాను .మరొక ప్రక్క సంస్కృతంలో రఘువంశం చెప్పేవారు. వారు గ్రామంలో లేకపోవడంచేత ఆర్యాపురం సంస్కృత పాఠశాలలో కొంతకాలం చదవడం జరిగింది. తరువాత దువ్వూరి సుబ్బన్నగారు సీతంపేటలో పాఠశాల పెట్టారు. దానిలో ముక్కవల్లి అప్పన్న దీక్షితులు పనిచేసే వారు. వారి వద్ద కొంత, కొన్ని రోజులు మాత్రం చదవడం జరిగింది. కుమార సంభవం కొంత చదివితిని. శ్రీపాద పేరయ్యశాస్త్రిగారి వద్ద మేఘసందేశం ప్రారంభించితిని. ఈ స్థితిలో మా అనుసూయ పిన్నిగారి భర్త పిశుపాటి సుబ్రహ్మణ్యశాస్త్రిగారు మా యింటికి వచ్చినారు. నా చదువు గురించి అడుగగా మా తండ్రిగారు నా చుదువుగురించి చెప్పినారు. ఆయన నన్ను సంస్కృత శబ్దాలు శ్లోకాలు అడిగి నాకు సంస్కృతం బాగానే వస్తోంది పిఠాపురంలో మా అన్న గారు,తమ్ముడు వున్నారు. అక్కడ ప్రవేశపెట్టి చదివిస్తే మంచిదని మా తండ్రిగారిని ఒప్పించి పిఠా పురంలో అన్నదమ్ములకు అప్పచెప్పిరి.

1939లో నా11వ సం॥రం యీ విధముగా నా

భూమ్మీద నా జీవితకాలాన్ని సరిగ్గానే అంచనా వేసావు, శుభాకాంక్షలు అని వరాహమిహిరుడు ఆయనను ఇంద్రసభలో అభినందిస్తున్నాడమో తెలియదు. అష్టాదశ జ్యోతిష ప్రవర్తకులతో అనునిత్యము శాస్త్రచర్చ జరుపు తున్నారేమో తెలియదు.

మధురమైన పద్ధతిలో ఈ లోకాన్ని మెప్పించి మధురవారి పంచాంగాన్ని మధురంగా ప్రతిష్ఠించేందుకు గాను మధురవారు మరల మధురంగా జనించే మధుర మైన గణికులకోసం ఎదురుచూస్తూ.....

నేను రచించిన '**పంచాంగాన్ని నమ్మడమెలా?-ఒక ఆలోచన**' అన్న పుస్తకాన్ని బ్రహ్మశ్రీ మధురకృష్ణ మూర్తిశాస్త్రిగారికి సమర్పించే నిమిత్తం వారింటికి వెళ్ళి నపుడు ఒక పదినిమిషాలపాటు వారితో గడపగలిగే అదృష్టం నన్ను వరించింది. ఆ పదినిమిషాల సంభాషణ నాకు జీవితకాల మాధుర్యాన్ని ప్రసాదించింది. అటు వంటి మధురమూర్తికి ఈ అక్షర నివాళులు మినహా మరేమి సమర్పించుకోలేని అశక్తుణ్ణి.

చదువు పిఠాపురం లో ప్రారంభమైనది. 1939-42 మధ్య బ్రహ్మశ్రీ పిశుపాటి విశ్వేశ్వరశాస్త్రిగారి వద్ద మేఘ సందేశంతో ప్రారంభించి నైషధాంతం కావ్యాలు, సిద్ధాంతకౌముది పూర్వభాగం చదువుతుండగా మా గురువుగారికి నెల్లూరులో ఉద్యోగం వచ్చి వెళ్ళినారు. మా తల్లితండ్రులకు అంత దూరం పంపే ఉద్దేశం లేక రాజమండ్రికి తీసుకు వచ్చారు. 1943సం.లో నేను రాజమండ్రి లోనే ఉన్నాను. ఏ చదువులేదు సలహా చెప్పే వారు లేరు. మా తండ్రిగార్కి పండితుల పరిచయాలు లేవు. మా బంధువులున్నా వారు పట్టించు కోలేదు.

మాతండ్రిగారికి ఏమి యుతోచక బచ్చురాజుగారి ఖాయిదా కొట్టులో తరిఫీజుకు ప్రవేశపెట్టారు. అక్కడ డోకడాలు లెక్కపెట్టడం -సరుకుల వివరాలు వ్రాయడం నేర్పేవారు. 2 మాసాల తరువాత అక్కడ మానివేసితిని. నాకు 14- 15సం॥రా ల వరకు నా చదువు ఎటూ కాకుండా అయి పోయినది. మరొకసారి వ్యాకరణం చదవాలని ప్రయత్నంలో రేలంగి లో ఒక పండితు లున్నారు వారు శ్రద్ధగా పాఠం చెప్పగలరని తెలిసి రేలంగి ప్రయాణమై వెళ్ళితిని. నా అదృష్టం రైలు దిగగానే తెలిసిపోయింది. వారు (వ్యాకరణ పండితులు) గతించినారని చెప్పగా మనస్సు వికలమైపోయినది. గొప్ప దుఃఖం వచ్చింది. కొంత సేపయిన తరువాత తణుకు సజ్జాపురంలో మా పినతండ్రి పిశుపాటి సుబ్రహ్మణ్యశాస్త్రిగారు అక్కడే వున్నారు. అక్కడకు వెడదామని, ఆయన కూడా గొప్ప వ్యాకరణ పండితుడే కనుక అక్కడే వుండి చదువవచ్చని ఆ రోజు తణుకు చేరితిని. ఆయన బాగా ఆలోచించి మా కుటుంబస్థితి ఆర్థికంగా బాగాలేదని నన్ను ప్రయోజకుడిని చేస్తే కుటుంబానికి సహకారం జరుగుతుందని ఋగ్వేద స్మార్తం చెప్పించి 2, 3ఏండ్లలో ప్రయోజకుడు అవుతాడని స్మార్తపండితుల గురించి వాకబు చేయగా "జుత్తిగ" అను గ్రామంలో వాజిపేయాజుల లక్ష్మణావధానులుగారు న్నారని తెలుసుకొని అక్కడకు వెళ్ళగా వారికి అనేక ఆశ్రయాలున్నాయని ఖాళీ ఉండదని, ఉండ్రాజవరంలో వాజిపేయాజుల వెంకట సుబ్రహ్మణ్య సోమయాజులుగారు(తమ్మన్న సోమయాజులు గారు) చాలామందికి స్మార్తం చెప్పినారని, వారు గొప్ప విద్వాంసు లని అక్కడకు వెళ్ళమని సలహా యిచ్చిరి. ఆ ప్రకారం మరలా తణుకు చేరి ఉండ్రాజవరం వెళ్ళితిని. ఒక వారం రోజులు పాటు ఈ విధంగా ప్రయత్నించి ఉండ్రాజవరం చేరితిని.

> నన్ను అన్నివిధాల పరీక్షించడం జరిగి నది. తరువాత నీకు జ్యోతిషము వస్తుంది. స్మార్తము రాదు. అయినా నీవు కోరి వచ్చినందున చెప్ప గలను. కాని నీవు మాత్రము ప్రసిద్ధ జ్యోతిష పండితుడవు కాగలవని దానిని ప్రారంభించి చెప్పగలను.

(పిఠాపురంలో చదువుకునేప్పుడు మా పిన్నిగారి బావ గారు చిదంబర శాస్త్రి గారు(శతావధాని) నాయందు అమితప్రేమతో చదువు గురించి అనధ్యయన దినాలలో కట్టు శ్లోకాలు చదవడం వ్యాఖ్యానాలను బాగుగా వివరించి చెప్పి సంస్కృతంలో నాకు మంచి జ్ఞానాన్ని ప్రసాదించేరు. శ్రీ విశ్వేశ్వరశాస్త్రిగారు పాఠం చెప్పడం, కౌముదిచింతనని వారణాసి సుబ్రహ్మణ్యశాస్త్రిగారింటికి వెళ్ళి వారి విద్యార్థులచే చింతన చేయించడం జరుగుతు వుండేది. అక్కడ చదివిన చదువు వలన సంస్కృత గ్రంథమును సులభంగా అర్థం చేసుకొనే స్థితి ఏర్పడింది. వారి కుమారుని కంటే అభిమానముగా చూచేవారు.

యజ్ఞోపవీతములను తయారుచేయడం బాదపు ఆకులతో విస్తళ్ళు కుట్టడం, తాటి ఆకులతో చదరలు అల్లడం వంటి చేతి పనులు నేర్పినారు. వారిద్దరి యొక్క ప్రేమాభిమానాలు వారి చెప్పిన చదువుల వలననే భవిష్యత్తు బాగుగా నడిచింది. 1944 సం॥రం నా 16వ సం॥రంలో ఉండ్రాజవరం చేరితిని.

1944 చైత్ర శుద్ధత్రయోదశి మధ్యాహ్నం 12-00 గంటలకు ఉండ్రాజవరం మా గురువుల యింటికి చేరితిని, ఆ సమయంలో మా గురువుగారి భార్యగారు నన్ను చూచి నీవు శచీదేవి కుమారుడవా! రా నాయనా! అన్నం తిన్నావా అని కుశల ప్రశ్నలు వేసినారు. ఆ సమయములో నా ఆనందమునకు అవధులు లేవు.

నేను అరుగుమీద పెట్టినిపెట్టి పైకి వెళ్ళగానే మా గురువుగారితో నన్ను పరిచయం చేసారు. మా గురువు గారికి మామాతృవర్గం అంతా తెలుసు ఆ సమయంలో వారు బ్రహ్మసూత్రభాష్యం చూస్తున్నారు. ఆ గ్రంథమును ప్రక్కకుపెట్టి నాతో మాట్లాడినారు. మా ఇద్దరిమధ్య జరిగిన సంభాషణలో వారెంత గొప్ప పండితులో అవగతమైనది.

నాపేరు మా తండ్రిగారిపేరు వగైరా వివరాలు తెలుసుకున్న తరువాత నా ఆలోచనను చెప్పితిని.

నీకు పై సాహిత్యం (నాటకాంతం) చెప్పగలను. వ్యాకరణముకూడా భాష్యాంతం చదువుకోవచ్చు. తర్కము ప్రకరణాంతం వర్కు చదువుకోవచ్చు. ఋగ్వేద స్మార్తం, యుజుర్వేద స్మార్తం చెప్పగలను. జ్యోతిషంలో సిద్ధాంతభాగం తప్ప జాతక, సంహితా భాగాలు చెప్పగలను. వారికి దగ్గర చూపువలన గణితం చేయడం కష్టమని సిద్ధాంతము చదువలేదని చెప్పినారు. తరువాత పురాణాలు చెప్పేవారు. హార్మోనియం మీద అప్పుడప్పుడు వాయిస్తు సంగీతమును పాడేవారు. వారిదొక సరస్వతీ స్వరూపముగా తోచినది. దైవానుగ్రహమువలన నాకు విద్య వచ్చే అవకాశం వుందని తోచినది. ఆ సమయము చైత్రమాసము అగుట చేత వారి ఆశ్రయాలలో వివాహాది శుభకార్యములు వీరి బ్రహ్మత్వంలోనే జరుగును, కావున నేను వెళ్ళిననాటి నుండి ఆ ప్రాంతములందు వివాహా దులను చేయించుటకు ప్రయాణాలు వల్ల వారితో నన్ను కూడా తీసుకుని వెళ్ళేవారు. ఆ విధంగా చైత్ర, వైశాఖ, జ్యేష్ఠమాసాల లోను ప్రయాణాలు వివాహాది శుభకార్యాలను జరిపించి యింటిలో కొంచెం స్థిమితం నొందినారు. అటుపైన ఒక రోజున నా చదువును గురించి అడిగితిని. వారు యీ విధముగా తెలిపిరి.

నేను వారితో కూడా వుండి ప్రయాణాలు చేసేప్పుడు అనేక ప్రశ్నలు వేసి నా వల్ల సమాధానాలు చెప్పించేవారు. తెలియకపోతే తెలియదని చెప్పేవాడిని. అప్పుడు వారే సమాధానం చెప్పేవారు. నన్ను అన్ని విధాల పరీక్షించడం జరిగినది. తరువాత నీకు జ్యోతిషము వస్తుంది. స్మార్తము రాదు. అయినా నీవు కోరివచ్చినందున చెప్ప గలను. కాని నీవు మాత్రము ప్రసిద్ధ జ్యోతిష పండితుడవు కాగలవని దానిని ప్రారంభించి చెప్పగలను దీనితో సంస్కృతములో పై సాహిత్య గ్రంథాలు, స్మార్తము చెప్పుతాను. జ్యేష్ఠ బహుళం లో ముహూర్తము ఏర్పాటు చేసితిని అని చెప్పినారు.

ఆ దినము జ్యేష్ఠ బహుళ విదియగాని పంచమి గాని కావచ్చును. జ్ఞాపకం లేదు. నాది రోహిణి నక్షత్రం దీనికి కుదిరిన రోజు అయివుండాలి. ఆ రోజున ముందుగా విఘ్నేశ్వరపూజ ప్రారంభించినారు. జ్యోతిషంలో జాతక భాగమునకు బృహత్పరాశర హోరాసారమును, సంహితాభాగమునకు "వశిష్ఠ సంహిత"ను ప్రారంభించి 3పాఠాలు చెప్పినారు. ప్రతిదినం యీ ప్రకారము చెప్పేవారు. ఒకొక్క రోజు కుదిరేది కాదు. ఆలోటు తరువాత రోజు పాఠంలో సరి పెట్టేవారు. ఈ విధంగా నాయందు విశేషానుగ్రహము కలవారై విద్య చెప్పేవారు. ఆ సం.లో 1944లో గోదావరి పుష్కరాలు వచ్చుటచేత వారి అనుమతితో రాజమండ్రి వచ్చి పుష్కరాల తరువాత మరల వెళ్ళితిని. అప్పుడు పై 3 పాఠాలతోపాటు సాహిత్యంలో చంపూ రామాయణం ప్రారంభించినారు. నీకు సంస్కృతంలో బాగా జ్ఞానము న్నందున పరాశరహోర(జాతకభాగం) శ్లోకాలు కంఠస్థంచేసి అర్థమును తెలుసుకొనుము, సందేహము వచ్చిన చోట అడుగుము- ఇట్లే వశిష్ఠ సంహితలో శ్లోకాలు కంఠస్థం చేయమని చెప్పినారు. చంపూ రామాయణం పాఠం చెప్పేవారు. సామాన్యంగా పాఠం మధ్యాహ్నం 3నుండి 5గంIIలకు మధ్య, రాత్రి 8-9లోపున చెప్పేవారు ఈ విధంగా ఆ సంIIరంలో బృI పI హోరా 35 అధ్యాయాలు వసిష్ఠసంహితలో వివాహ ప్రకరణం, స్మార్తంలో విఘ్నేశ్వరపూజ, పుణ్యాహ వాచనం, అగ్నిముఖం చెప్పినారు. స్మార్తం చెప్పడంలో వారెక్కువ శ్రద్ధ చూపేవారు కాదు.

జాతకం వేయడం దాని తాలుకు గ్రహస్ఫుట, భావ స్ఫుటములు, షోడశవర్గ- వింశోపక బలసాధనములు, అప్రకాశక గ్రహసాధన వర్కు చెప్పి అష్టకవర్గు చెప్పినారు.

అష్టకవర్గు పని చాలా జాగ్రత్తగా చేయివలసియుండేది. ఎక్కడైనా తప్పుబడితే సరిచేయడం కష్టమయ్యేది. 2వ సం.లో వసిష్ఠ సంహిత పూర్తిగా చదివితిని. పరాశర హెూర 60 అధ్యాయములు పూర్తిచేసితిని.

అందులో జైమిని సూత్రములు 2 అధ్యాయములు శ్లోకరూపముగ అర్ధముతో నున్నవి. అందువలన జైమినీ సూత్రములు బొంబాయిలో అచ్చయినది నీలకంఠ వ్యాఖ్య తోనున్నది మా గురువుగారి వద్ద నున్న పుస్తకం ఇచ్చి సూత్రాలను కంఠస్థం చేయించారు. ఆ పుస్తకంలో 3,4 అధ్యాయాలు సూత్రములే తప్ప వ్యాఖ్యానం లేదు.

ఆ విధంగా జైమినీలో 2 అధ్యాయములు, పరాశరహెూర సహాయముతోను నీలకంఠ వ్యాఖ్యతోను చదివించిరి. మధ్య మధ్యలో నాకు ఖాళీగా ఉన్నప్పుడు ముహూర్తదీపిక- ముహూర్త దర్పణం- కాలామృతం చదవడం పూర్తిచేసితిని. కాలామృతమును వ్యాఖ్యాన సహాయముతో నేనే చదివి సందేహాలున్న చోట వారివద్ద సందేహనివృత్తి చేసుకునేవాడిని. అటు పైన వారివద్ద నున్న ముహూర్త మార్తాండం, ముహూర్త చింతామణి చదివితిని. చింతామణి ముహూర్త గ్రంథాలలో ఉత్తమ గ్రంథమని చెప్పి దానిని పూర్తిగా చదివించి, నాడీ కూటము దగ్గర యాత్రా ప్రకర ణములో కొన్ని ముఖ్య విశేషాల దగ్గర విశదీకరించి చెప్పి నారు. 3వ సం॥రం బృహజ్జాతకం పాఠం ప్రారంభించి దీనికి భట్టోత్పల వ్యాఖ్య, రుద్రవివరణము-నౌకా వ్యాఖ్యల సహాయ ముతో పాఠము చెప్పేవారు. ఈ గ్రంథము యవన మతమునకు సంబంధించినదని, దీనిని సారావళి గ్రంథ సహాయముతో రెండు పుస్తకాలను పాఠం చెప్పినారు. బృహజ్జాతకాన్ని వరాహమిహిరుడు వ్రాసినాడు మరియు లఘుజాతకము కూడా వ్రాసెను, సారావళి కళ్యాణవర్మ వ్రాసెను. ఈ పుస్తకాలు చదువుటవలన యవనమతము పరాశరహెూరను చదువుట వలన పరాశరమతము, జైమినీ సూత్రములు చదువుట వలన జైమిని మతము తెలిసినవి. 1. పరాశరమతము 2. జైమిని మతము, 3.యవన మతము అను మూడు మతాలు చెప్పి జాతకఫలితాలను చెప్పుటకు తగిన జ్ఞానాన్ని ప్రసాదించిరి.

ఇట్లే ముహూర్త విషయమై సంహితా-ముహూర్త గ్రంథాలను చెప్పి జాతక ముహూర్తములను బాగుగా కృషి చేయించిరి. దీని తరువాత ప్రశ్నా భాగము కూడా నేర్పించి "ఛప్పన్నము" దైవజ్ఞవల్లభము అను రెండు గ్రంథాలను చెప్పి ప్రశ్న ఫలితాలను చెప్పించేవారు. ఈ ప్రకారము 3 సంవ త్సరములు గడిచాయి.

నాలుగవ సంవత్సరంలో వాస్తుశాస్త్రము, గృహము లను కట్టించుటకు తగిన గ్రంథము వారి వద్ద సంస్కృతంలో శిలా అక్షరములతో ముద్రించబడిన "విశ్వకర్మప్రకాశిక" అను 14ఆధ్యాయముల గ్రంథమును చెప్పినారు. తెలుగులో వాస్తుసార సంగ్రహమును చెప్పిరి. వాస్తు చెప్పేడప్పుడు నిర్మాణక్రమంలో వచ్చే అనేక విషయాలు తాపి పనివారివలన, వడ్రంగి పనివారి వలన తెలుసు కోవాలి. కనుక ఆచంట వెంకన్న అనే తాపీ మేస్త్రి ద్వారా ఆయా విషయాలను నేర్పించేవారు. భూమిలో పునాదులు, భూమిపైన పునాదులు, గోడలు వానిని కట్టే పద్ధతులు అంటే 1పునాది కట్టించే ప్పుడు బద్ధిరింపులు గోడల నిర్మాణాల 4, 9, 14, 18, 22 అంగుళాల వెడల్పుగల గోడలు నిర్మించేప్పుడు ఇటుకలను పేర్చడం, మట్టిని తయారు చేయించడం సున్నం తయారు చేయించడం నేర్పేవారు. వడ్రంగి పనివారు ద్వార ప్రమాణము, కిటికీల ప్రమాణము, పెంకుటి ఇండ్లపైన దూలాలు, వాసాలు, దొడ్డికట్టుట యిత్యాదులను నేర్పేవారు. అందులో విషయాలను స్థూలంగా తెలుసుకొనేవాడిని.

మా గురువుగారిని యిల్లు కట్టుకునేవారు తీసుకొని వెళ్ళినప్పుడు నన్నుకూడా తీసుకుని వెళ్ళేవారు. ఆచంట వెంకన్న వుండేవాడు. ఆయాదులు కట్టడం, గుమ్మాలు, కిటికీలు వాటి ప్రమాణాలు తెలుసుకోవడం వంటివి వుండేవి. దిక్సాధనము, నేలమీద ఇంటి యొక్క స్వరూపమును ముగ్గుతోవేసి చూపడము, తాడు కట్టడం మూలలు సరిచేయడం వగైరాలను నేర్పేవారు. గణితము మా గురువుగారు చెప్పగా యింటి నిర్మాణము గురించి ఆచంట వెంకన్న నేర్పేవాడు. యీ విధంగా ఏకశాల గృహాలు, మండువా యిళ్ళు కట్టినవాని ద్వారానే

నేర్చుకోనె విషయాలను నేర్పేవారు. 1946,47సం.లో వీనితో పాటు సాహిత్యగ్రంథాలు, నాటకాలు చెప్పినారు. చాలా వరకు నాకు విషయాలను తెలిపినారు. తరచుగా గ్రంథాలను చదువుకుంటు వుండేవాడిని. హింది ప్రాధమిక, మధ్యమ పరీక్షలకు సంబంధించిన పుస్తకాలను చదివితిని. ఆయుర్వేదం భిషక్ పరీక్షలను చక్రవర్తి లక్ష్మణా చార్యులుగారితో 1సంవత్సరం చదివితిని.

యీ విధంగా జరుగుతుండగా రాజమండ్రిలో మా కుటుంబ స్థితిలో మార్పులు వచ్చి యిబ్బందులలో ఉంది. 26-1-1946వ తేదిన రాజమండ్రి సీతంపేట లో గల మా స్వంత యిల్లును అమ్మివేసి వీరభద్రపురంలో అద్దికి వెళ్ళినట్లు నాకు ఉత్తరాన్ని మా తండ్రిగారు వ్రాసినారు. 1948 ఫిబ్రవరిలో వివాహమైనది. అక్కడనుండి చదువు ఆపివేసి రాజమండ్రి వచ్చితిని. అద్దెకున్న యిల్లు అగ్ని ప్రమాదము చేత కాలిపోయి నందున రాజమండ్రి చేరితిని, దువ్వూరి రామకృష్ణరావు గారి సత్రంలో 2గదులు ఇచ్చి ఆపదనుండి రక్షించి నారు.(1948-49)అక్కడనుండి నేను సంసారానికి బాధ్యత వహించవలసి వచ్చింది. మా తండ్రిగారు నేత్ర దోషము వచ్చుటచే ఉద్యోగము చేయడం ఆగిపోయినది నన్ను కాకివారి కొట్టుకు తీసుకువెళ్ళి వాళ్ళ తాలూకు లెక్కలను వ్రాయించేవారు. కాకివారు(పెద్ద వెంకటా చలం-చిన్న వెంకటాచలంగార్లు) వారు యథా ప్రకారం జీతం ఇచ్చేవారు 1పూట మధ్యాహ్నంనుండి సాయంత్రం వర్కు పనిచేసేవాడిని. ఇక్కడ దైవానుగ్రహముచేత నేను జాతకాలు ముహూర్తము, వాస్తు చెపుతానని తెలుసుకొని రోజురోజుకు ఎవరో వచ్చి జాతకం వేయించుకోవడం ముహూర్తములు పెట్టించుకోవడం వంటివి జరుగుతు వుండేవి. దానిద్వారా ఏదో కొంత ద్రవ్యము వచ్చేది. ఎక్కువ కష్టంలేదు, సుఖం లేదు కాలక్షేపము జరిగేది.

క్రమక్రమముగా అనుకూలముగా కాలము గడిచేది 1949లో నా భార్య కాపురమునకు వచ్చుటచేత శ్రీపాద రత్తమ్మగారి యింటిలో అద్దెకు వెళ్ళినాము. (వీరభద్రపురం). అక్కడ కొంతకాలమున్న తరువాత యిల్లు మారినాము. మావీధికి వెనుక వీధిలో చల్లా రామమూర్తి గారి యిల్లు ఖాళీగా వుందని వారే వచ్చి వారింటిలోకి మార్పించేరు. నేను ఉండ్రాజవరంలో చదువుకునేప్పుడు మా గురువుగారిచేత యింటి విషయము అడిగి యింటి ప్లాను, వగైరాలన్ని పెట్టించు కున్నారు. ఆ కారణంచేత 1950లో ఆయింటికి వెళ్ళితిమి. రామమూర్తిగారు అభిమానం గా వుండేవారు. అక్కడ వుండగానే మా తమ్మునకు వివాహమైనది. మా తండ్రిగారు 17-2-1951వ తేదిన మరణించిరి.

